విలేఖరులు
కావలెను
రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.
(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)
పూర్తి వివరములకు: 6281086394
సంప్రదించగలరు ఎడిటర్ చల్లా శ్రీకాంత్

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM
RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 268 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 3 నవంబర్ 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 268 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 3 SUNDAY NOVEMBER 2024 | PAGES : 8 | Rs :2-00

# సంక్రాంతిలోపు రోడ్లపై ఉన్న గుంతలన్నీ పూడ్చాలి: సీఎం చంద్రబాబు

అనకాపల్లి: రోడ్లు అనేవి నాగరికతకు చిహ్నామని.. రహదారులు బాగుంటే పరిశ్రమలు వస్తాయని సీఎం చంద్రబాబు అన్నారు. అనకాపల్లి జిల్లాలో ఆయన పర్యటించారు. వెన్నెలపాలంలో రహదారిపై ఉన్న గుంతలు పూడ్చే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సీఎం వెంట మంత్రులు అనిత, కొల్లు రవీంద్ర తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు."రాష్ట్రంలోని రోడ్లు నరకానికి రహదారిగా మారాయి. రహదారులు ఈ దుస్థితికి రావడానికి గత పాలకులే కారణం. గత సీఎం రోడ్లపై ఈత కొలనులు ఏర్పాటు చేశారు. రహదారులు అభివృద్ధికి చిహ్నం. గుంతలు లేని రోడ్లకు వెన్నెలపాలెంలో శంకుస్థాపన చేశాం. రహదారులు బాగుంటే వ్యాపారాలు బాగా జరుగుతాయి. సంక్రాంతిలోపు రోడ్లపై ఉన్నటువంటి గుంతలన్నీ పూడ్చాలి. రౌడీ రాజకీయాలు వద్దు.. అభివృద్ధి రాజకీయాలు కావాలి. 2014-19లో రహదారులు ఎలా ఉండేవో గుర్తుకు తెచ్చుకోవాలి. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 24 వేల కి.మీ సిమెంట్ రోడ్లు వేశాం. రహదారులపై గుంతలు లేకుండా చూసే బాధ్యత మాది. రాష్ట్రంలో మళ్లీ భూతం రాకుండా చూసే బాధ్యత ప్రజలది"

**గుంతలు పూడ్చేందుకు వారికి మనసు రాలేదు..**

"గత సీఎం రాజధాని పేరిట మూడు ముక్కలాట ఆడారు.



రోడ్లపై గుంతలు పూడ్చేందుకు జగన్‌కు మనసు రాలేదు. రూ. 450 కోట్లు పెట్టి రుషికొండలో మాత్రం ప్యాలెస్ కట్టుకున్నారు. ఇలాంటి వారికి ఎలాంటి శిక్ష వేయాలో కూడా తెలియట్లేదు"

**దోచుకోవడం తప్ప జగన్‌కు అభివృద్ధి తెలియదు..**

"విశాఖపట్నంలో రైల్వే జోన్ ఏర్పాటుకు వైకాపా స్థలం ఇవ్వలేదు. దోచుకోవడం తప్ప అభివృద్ధి తెలియని జగన్ కేంద్ర ప్రభుత్వానికి సహకరించకుండా రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే విశాఖ రైల్వే జోన్‌కు స్థలం కేటాయించాం. నక్కపల్లి వద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తాం. ఇంటికొక ఐటీ ఉద్యోగి రావాలని గతంలో పిలుపు ఇచ్చాం. గ్రామాల్లో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. దీపం పథకాన్ని గతంలో అవహేళన చేశారు. నేడు దీపం 2 కింద మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తున్నాం. వ్యవసాయానికి, డ్వాక్రా మహిళలకు డ్రోన్లు అందించే కార్యక్రమాన్ని చేపట్టాం. 175 నియోజక వర్గాల్లో 175 పారిశ్రామిక హబ్‌లు ఏర్పాటు చేస్తాం. రతన్ టాటా స్ఫూర్తితో ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేయాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యం""ఐదేళ్ల విధ్వంసంతో రాష్ట్రంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. జరిగిన నష్టాన్ని ఐదు నెలల సమయంలో సరిదిద్దే చర్యలు చేపట్టాం. పోలవరం నీళ్లు విశాఖకు తరలిస్తాం. అనకాపల్లిని పేదరికం లేని జిల్లాగా మారుస్తాం" అని చంద్రబాబు అన్నారు.

**దొంగతనంగా ఇసుక వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు**


"రాష్ట్రంలో ఉచిత ఇసుకలో ఎక్కడా రాజీ లేదు. దొంగతనంగా ఇసుక వ్యాపారం చేస్తే ఊరుకునేది లేదు. మద్యంలో ఇష్టానుసారం ధరలు పెంచితే ఊరుకోను. బెల్ట్ షాపులు పెడితే బెల్ట్ తీస్తా. గతంలో చెత్త పన్ను అంటూ చెత్త పాలన చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గుంతలు లేని రోడ్లు ఉండాలి. డ్రోన్లు పంపించి గుంతల రోడ్లను పరిశీలిస్తాం""సమాజంలో పరమ నీచులు ఉన్నారు. ఆడపిల్ల అంటే విలాస వస్తువు కాదు. పసిపిల్లలపై అత్యాచారాలు చేస్తున్నారంటే వారిని ఏమనాలి? ఎవరైనా ఆడపిల్లల జోలికొస్తే వారికి అదే చివరి రోజు" అని చంద్రబాబు హెచ్చరించారు.

# పోలవరం ఎత్తు తగ్గించినట్టు ఆధారాలు చూపండి.. అంబటికి మంత్రి నిమ్మల సవాల్



అమరావతి: అబద్ధాలు ఆడటం లో వైకాపా నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబుది అందె వేసిన చెయ్యి అని మంత్రి నిమ్మల రామానాయుడు ఎద్దేవా చేశారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తుని 41.15 మీటర్లకు కుదించేలా కేంద్రంతో చంద్రబాబు రహస్య ఒప్పందం చేసుకున్నారని..ఆ విషయాన్ని గోప్యంగా ఉంచినట్టు అంబటి ఆరోపించడం చూస్తే ఆయన మానసిక స్థితి సరిగా లేదేమోననే అనుమానం కలుగుతోందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గించినట్లు ఆధారాలుంటే చూపించాలని నిమ్మల సవాల్ చేశారు. నిద్రపోయే వాళ్లను లేపొచ్చు కానీ.. నిద్ర నటించే వారిని ఎవరూ లేపలేరని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. అంబటికి అన్నీ తెలుసు.. అయినా వాళ్ల పార్టీ అధినేత మెప్పుకోసం చెప్పిన అబద్ధాలనే పదేపదే చెబుతున్నారని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్'లో అంబటి రాంబాబు చేసిన ట్వీట్‌కు నిమ్మల కౌంటర్ ఇచ్చారు."పోలవరం ఎత్తు తగ్గిస్తున్నట్లు ఎవరు చెప్పారు? ప్రభుత్వానికి తెలియకుండా వైకాపా నేతలకు మాత్రమే సమాచారం పంపించారా? పోలవరం ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్లకు పెంచి పూర్తి చేస్తామని మేం చెబితే సరిపోదా. ప్రధాని మోదీ, కేంద్ర జల్ శక్తి మంత్రితో చెప్పించాలా? కేంద్రం, రాష్ట్రంలోనూ ఎన్డీఏ ప్రభుత్వాలే ఉన్నాయి. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలది ఒకటే మాట.. ఒకటే బాట. మా పార్టీ అధినేత చంద్రబాబుకి పోలవరం, అమరావతి రెండూ రెండు కళ్లు. ప్రగతి, సంక్షేమం ఆయనకు సమప్రాధాన్యమైనవి. పోలవరాన్ని సాంకేతిక సలహా మేరకు ముందుకు తీసుకెళ్తాం. పోలవరం ప్రాజెక్టుపై మాకు నూటికి నూరుశాతం చిత్తశుద్ధి ఉంది. ప్రాజెక్టును నిర్దేశిత సాంకేతిక ప్రమాణాల మేరకు నిర్మించి తీరుతాం. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీగా ఉంటాం. వైకాపా నేతలు అబద్ధాలు, డైవర్షన్ పాలిటిక్స్ మానుకోవాలి" అని నిమ్మల హితవు పలికారు.

# ఉగ్రవాదులను చంపకూడదట.. ప్రాణాలతో పట్టుకోవాలట!



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్థానే కారణమని ఇటీవల పదేపదే చెబుతున్న నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులను చంపకుండా, ప్రాణాలతో పట్టుకోవాలని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఉగ్రవాదులను సజీవంగా బంధించి వారిని విచారిస్తే.. ఉగ్రమూకల వ్యూహాలు తెలుస్తాయని ఆయన చెబుతున్నప్పటికీ.. విపక్ష ఎన్డీయే నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఉగ్రవాదులను సజీవంగా పట్టుకునేందుకు ప్రయత్నిస్తే.. సైనికులను వాళ్లు వదిలిపెడతారా? అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కేవలం ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం వాటిల్లకుండా ఉండేందుకే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడుతున్నాయి. శనివారం ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల బుద్గాంలో జరిగిన ఉగ్రదాడిపై కేంద్రం దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రజలకు ఎన్నో అనుమానాలున్నాయని, ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. "ఇటీవల జరిగిన ఉగ్రదాడులు ప్రభుత్వాన్ని కూలదోయాలనే లక్ష్యంతో జరిగినట్లు ఎందుకో అనుమానంగా ఉంది. ఈ సారి ఉగ్రవాదులను హతమార్చకుండా ప్రాణాలతో పట్టుకుంటే.. వారి వెనక ఎవరున్నారో కూపీ లాగవచ్చు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా ఏజెన్సీ పని చేస్తుందేమో తెలుసుకోవచ్చు" అని ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లో జరిగిన దాడుల మూలాలు పాకిస్థాన్‌లోనే ఉన్నప్పటికీ.. మరింత కచ్చితమైన వివరాలు తెలుసుకునేందుకు విచారణ అవసరమని ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

**ఫరూక్ వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకోవద్దు: శరద్ పవార్**

ఉగ్రవాదులను సజీవంగా పట్టుకోవాలన్న ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలను ఎన్సీపీ-ఎస్సీపీ చీఫ్ శరద్ పవార్ సమర్థించారు. ఫరూక్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. " ఫరూక్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లో చాలా సీనియర్ నేత. అక్కడి పరిస్థితులపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. మొన్నటి వరకు జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్థానే కారణమని చెప్పిన ఆయన.. ఇవాళ ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకొని, విచారించాలని డిమాండ్ చేస్తున్నారంటే... ఆయన వ్యాఖ్యలను కేంద్రం తేలిగ్గా తీసుకోకూడదు. ముఖ్యంగా హోం శాఖ దీనిపై లోతుగా ఆలోచించి, కసరత్తు చేయాల్సిన అవసరముంది" అని బారామతి ఎన్నికల ప్రచారంలో సూచించడం గమనార్హం.

# మళ్లీ పేట్రేగిన కెనడా.. తీవ్రంగా ఖండించిన భారత్



దిల్లీ: భారత్‌తో దౌత్యసంబంధాలు క్షీణిస్తున్నా కెనడా వైఖరి మారడం లేదు. మరోసారి పేట్రేగిపో యింది. ఆ దేశ మంత్రి ఒకరు కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై అసంబద్ధ ఆరోపణలు చేశారు.దీనిని భారత్ తీవ్రంగా ఖండించింది. కెనడా హైకమిషన్ ప్రతినిధిని పిలిపించి తీవ్ర నిరసన వ్యక్తంచేసింది. కెనడాలో ఖలిస్థానీ సానుభూతి పరులపై దాడుల వెనక భారత పాత్ర ఉందంటూ ఆ దేశ మంత్రి ఒకరు ఆరోపణలు చేశారు. అవి అసంబద్ధమైనవని, నిరాధారమైనవని భారత్‌కొట్టిపారేసింది.


# ముగిసిన నారా లోకేశ్ అమెరికా పర్యటన



న్యూయార్క్: అమెరికాలో ఏపీ మంత్రి నారా లోకేశ్ పెట్టుబడుల యాత్ర విజయవంతంగా ముగిసింది. వారం రోజుల పర్యటనలో 100కు పైగా దిగ్గజ కంపెనీల ప్రతినిధులతో ఆయన వరుస భేటీలు నిర్వహించారు.పరిశ్రమల ప్రతినిధుల్లో రాష్ట్రంలో పెట్టుబడులపై నమ్మకం కలిగించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ఉన్న అనుకూలతలతో పాటు సీఎం చంద్రబాబు విజన్‌ను ఆయన ఆవిష్కరించారు. ఐదేళ్ల విధ్వంసక పాలనలో దెబ్బతిన్న బ్రాండ్ ఏపీని పునరుద్ధరించడమే లక్ష్యంగా లోకేశ్ పర్యటన సాగింది. ఆయన ప్రతిపాదనలపై పలు దిగ్గజ కంపెనీలు సానుకూల సంకేతాలు ఇచ్చాయి. ఈ భేటీల ఫలితంగా జనవరిలో దావోస్‌లో జరిగే పెట్టుబడుల సదస్సులో పెద్దఎత్తున ఒప్పందాలు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.యువతకు పెద్దఎత్తున ఉద్యోగాలు కల్పించే పరిశ్రమలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తామని లోకేశ్ తెలిపారు. చివరి రోజున న్యూయార్క్‌లోని విట్ బై హోటల్‌లో పారిశ్రామికవేత్తలతో ఆయన సమావేశం నిర్వహించారు. బ్యాంక్ ఆఫ్ అమెరికా వైస్ ఛైర్మన్ పూర్ణ ఆర్ సగ్గుర్తిని కలవడానికి ట్రాఫిక్ రద్దీలో కాలినడకన వెళ్లారు. బ్లూప్రింట్‌తో వచ్చే పరిశ్రమలకు ఎటువంటి జాప్యం లేకుండా వెనువెంటనే అనుమతులు ఇచ్చేందుకు ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్‌మెంట్ బోర్డు చురుగ్గా పనిచేస్తోందని తెలిపారు. పెట్టుబడులకు అన్నివిధాలా అనుకూలమైన వాతావరణం నెలకొన్న ఏపీని ఒకసారి సందర్శించాల్సిందిగా అమెరికా పారిశ్రామికవేత్తలకు లోకేశ్ విజ్ఞప్తి చేశారు.

# వాసిరెడ్డి పద్మ దారి అటేనా ? వారంలో ప్రకటన..!

అమరావతి: ఏపీలో ఫైర్ బ్రాండ్ నాయకురాలిగా పేరు తెచ్చుకున్న వాసిరెడ్డి పద్మ గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఓ వెలుగు వెలిగారు. గతంలో ప్రజారాజ్యం పార్టీలో పనిచేసినా, ఆ తర్వాత కూడా రాని గుర్తింపు వైసీపీలో ఆమెకు వచ్చింది.జగన్ ఆమెను ఏకంగా మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ గా నియమించారు. ఓ దశలో విపక్ష నేతగా ఉన్న చంద్రబాబుకు సైతం నోటీసులు జారీ చేయడం, ఆయనతో నేరుగా వాగ్వాదాలకు దిగిన చరిత్ర ఆమెకు ఉంది. కానీ ఇప్పుడు పరిస్థితి మారిపోయింది.ఎన్నికలకు ముందు టికెట్ ఆశించి మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ పదవికి గుడ్ బై చెప్పిన వాసిరెడ్డి పద్మను జగన్ కరుణించలేదు. దీంతో వైసీపీకి దూరంగా ఉంటూ వస్తున్న ఆమె.. తాజాగా పార్టీని వీడారు. జగన్ పై తీవ్ర విమర్శలు కూడా చేశారు. ఇవాళ వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై ఓ రేప్ కేసు బాధితురాలి పేరు బయటపెట్టారంటూ విజయవాడ సీపీకి పద్మ ఫిర్యాదు చేశారు. దీంతో వైసీపీపై ఆమె నేరుగా పోరు మొదలుపెట్టినట్లు తెలుస్తోంది.దీంతో వాసిరెడ్డి పద్మ అధికార కూటమిలోని ఏ పార్టీలో చేరబోతున్నారనే చర్చ జరుగుతోంది. అయితే రాజకీయపరమైన నిర్ణయాన్ని మరో వారం రోజుల్లో ప్రకటిస్తానని ఇవాళ పద్మ తెలిపారు. తనకు అన్ని పార్టీలతో మంచి సంబంధాలు ఉన్నాయని,విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తనకు



ఆప్తులని వెల్లడించారు. త్వరలోనే ఏ పార్టీలో చేరేది ప్రకటిస్తానన్నారు. అయితే ఆమె టీడీపీలోనే చేరబోతున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి కృష్ణాలోని జగ్గయ్యపేట సీటును గతంలో వాసిరెడ్డి పద్మ ఆశించారు. కానీ ఆమెకే కాదు తాజాగా వైసీపీ నుంచి జనసేనలో చేరిన సామినేని ఉదయభానుకు కూడా ఆ సీటు ఇవ్వలేమని కూటమి పార్టీల నేతలు తేల్చిచెప్పేశారు. ఈ నేపథ్యంలో ఇదే జిల్లాలోని ఇంకేదైనా సీటు దొర్నుకుతుందేమోనని వాసిరెడ్డి పద్మ ఎదురుచూస్తున్నారు. త్వరలో టీడీపీలో చేరనున్న పద్మకు నియోజకవర్గాల పునర్విభజన తర్వాత కొత్తగా ఏర్పడే సీట్లలో ఏదో ఒకటి కేటాయించే అవకాశాలు ఉన్నాయి.

# ఉగ్రవాదులకు సరిగ్గా బదులిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



లఖ్‌నవూ: జమ్మూకశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు.జమ్మూకశ్మీర్‌లో ఇలాంటి దాడులు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదులకు దీటైన బదులు ఇస్తామని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులు నిజంగా దురదృష్టకరం. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేవు. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చేందు తోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి. ఉగ్రవాదులకు మన సైన్యం తగిన బుద్ధి చెబుతోంది. ఇప్పటివరకు ఎందరో ఉగ్రవాదులను మట్టుపెట్టాం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు.కాగా.. నేటి తెల్లవారుజామున బందిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భారత సైన్యానికి మధ్య ఎదురు కాల్పులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అంతకుముందు.. అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనం పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

# గప్పాలు కొట్టడం కాదు- అన్నపై నుంచి ఫోకస్ తప్పించిన షర్మిల





అమరావతి: వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డికి చెందిన సరస్వతి పవర్ ఇండస్ట్రీస్ వ్యవహారం మొన్నటి వరకు రాష్ట్ర రాజకీయాల్లో దుమారం రేపింది.టు వైఎస్ జగన్, ఆయన చెల్లెలు, ఇటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల మధ్య మాటల యుద్ధం నడిచింది.ఇప్పుడీ వివాదంపై నుంచి తన ఫోకస్‌ను మళ్లించారు షర్మిల. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎండగట్టే ప్రయత్నాల్లో ఉన్నారు.విద్యుత్ ఛార్జీలపై ఉద్యమించనున్నారు. ఈ నెల 5వ తేదీన రాష్ట్రవ్యాప్త ఆందోళనలకు పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ధర్నాలు, రాస్తారోకోలు, బైఠాయింపులు నిర్వహించనున్నట్లు షర్మిల వెల్లడించారు. పార్టీ శ్రేణులందరూ ఇందులో పాల్గొనాలని సూచించారు.ప్రతి సంవత్సరం మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేద కుటుంబాల్లో దీపం పెట్టామని గప్పాలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్.. విద్యుత్ సర్దుబాటు ఛార్జీలతో మరో వైపు వాతలు పెడుతోందని షర్మిల విమర్శించారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే ఇదేనని మండిపడ్డారు.ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది 2,685 కోట్ల రూపాయలు కాగా.. ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కుపిండి అదనంగా వసూలు చేసేది రూ. 6,000 కోట్లని ఆరోపించారు. ఇంకా 3,000 కోట్ల రూపాయల భారం ప్రజలపై అదనంగా పడుతోందని అన్నారు.దీపం - 2 కింద వెలుగులు పక్కన పెడితే- కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం కారు చీకట్లను నింపుతోందని షర్మిల ధ్వజమెత్తారు. ఇదంతా గత వైసీపీ ప్రభుత్వంపై నెట్టేసి, తమకు సంబంధం లేదని, బిల్లుల వసూళ్లకు అనుమతి ఇచ్చింది ఏపీఈఆర్సీనే తప్ప.. తాము కాదని కూటమి చెబుతోండటం కుంటి సాకులే తప్ప మరొకటి కాదని అన్నారు.గత ప్రభుత్వం తొమ్మిది సార్లు ఛార్జీలు పెంచిందని, తాము అధికారంలోకి వచ్చాక ఒక్క రూపాయి కూడా అదనపు భారం మోపమని, అవసరమైతే 35 శాతం ఛార్జీలను తగ్గిస్తామని హామీలు సైతం చంద్రబాబు, పవన్ కల్యాణ్ హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. వైసీపీ ప్రభుత్వానికి కూటమి ఏంటి తేడా? అంటూ ఆమె నిలదీశారు. అయిదేళ్లల్లో వైసీపీ ప్రభుత్వం 35,000 కోట్ల రూపాయల భారం మోపితే, చంద్రబాబు ప్రభుత్వం కూడా ఆ భారాన్ని కొనసాగించడం మొదలు పెట్టిందని మండిపడ్డారు. 6,000 కోట్ల రూపాయల భారం ప్రజలపై మోపడం భావ్యం కాదని, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ నుంచి సాయం తీసుకుని రావాలని అన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## అమెరికా కొత్త ఆంక్షలు!

అనుకున్నది సాధించటం కోసం, మాట వినని దేశాలను దారికి తెచ్చుకోవటం కోసం ఆంక్షల అస్త్రాన్ని ప్రయోగించటం అమెరికాకు అలవాటైన విద్య. దాన్ని సహేతుకంగా వినియోగిస్తున్నామా...ఆశించిన ఫలితాలు వస్తున్నాయా దుష్పరిణామాలు పుట్టుకొస్తున్నాయా అనే ఆలోచన దానికి ఎప్పుడూ రాలేదు. 'ప్రపంచంలో అగ్రజులం, మన మాట చెల్లుబాటు కావాలంతే...' అన్న పట్టింపే అధికం. ఉక్రెయిన్‌లో రష్యా యుద్ధానికి తోడ్పడుతున్నారని ఆరోపిస్తూ ప్రపంచవ్యాప్తంగా 400 సంస్థలపైనా, వ్యక్తులపైనా ఆంక్షలు విధిస్తున్నట్టు అమెరికా విదేశాంగ శాఖ గురువారం ప్రకటించింది. ఇందులో మన దేశానికి సంబంధించి 19 ప్రైవేటు సంస్థలున్నాయి.ఇంకా ఈ జాబితాలో చైనా, మలేసియా, థాయ్‌లాండ్, తుర్కియే, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) తదితరాలున్నాయి. ఈ దేశాలన్నీ రష్యాకు ఉపకరణాలు, విడిభాగాలు పంపుతున్నాయనీ, వీటితో ఆయుధాలకు పదునుపెట్టుకుని రష్యా ఉక్రెయిన్‌పై దురాక్రమణ యుద్ధం కొనసాగిస్తోందనీ అమెరికా ఆరోపణ. వీటిల్లో ఎలక్ట్రానిక్ ఉపకరణాలు, విమాన విడిభాగాలూ ఉన్నాయంటున్నది. పరాయి దేశాలపై ఆంక్షలు విధించేందుకు ఏ దేశానికైనా హక్కుంటుంది. కానీ ఆ దేశాలతో ఉన్న స్నేహసంబంధాలూ, ద్వైపాక్షిక ఒప్పందాలూ వగైరా చూసుకోవటం, అంతకుముందు సంబంధిత దేశాలతో చర్చించటం కనీస మర్యాద. అమెరికా ఎప్పుడూ ఈ మర్యాద పాటించిన దాఖలా లేదు.ఎప్పుడూ స్వీయప్రయోజనాలే పరమావధిగా భావించే అమెరికా తన విదేశాంగ విధాన లక్ష్యాలను నెరవేర్చుకోవటానికి ఆంక్షల్ని ఆయుధంగా మలుచుకోవటం పాత కథే. అయితే ఈమధ్యకాలంలో ఇది బాగా ముదిరిందని ఒక అధ్యయనం చెబుతోంది. దాని ప్రకారం మొదటి ప్రపంచయుద్ధానికీ (1914–18), 2000 సంవత్సరానికీ మధ్య అమెరికా 200కు పైగా ఆంక్షలు విధించిందని తేలింది. చిత్రంగా అటు తర్వాత ఈ రెండు దశాబ్దాలపైగా కాలంలో ఈ ఆంక్షలు తొమ్మిదిరెట్లు పెరిగాయని ఆ అధ్యయనం వివరిస్తోంది. అంటే ఎనిమిది దశాబ్దాల కాలంలో అమెరికా విధించిన ఆంక్షల సంఖ్య చాలా స్వల్పం. జాతీయ భద్రత, విదేశాంగ విధానం, ఆర్థికాంశాలు... ఒకటేమిటి అనేకానేక అంశాల విషయంలో ఈ ఆంక్షల జడి పెరిగిపోయింది.క్యూబా, వెనెజులా, ఇరాన్, ఇరాక్ తదితర దేశాలు ఈ ఆంక్షల పర్యవసానాన్ని ఎక్కువగా ఎదుర్కొంటున్నాయి. అసలు అవతలి దేశంనుంచి ఆశిస్తున్నదేమిటో చెప్పకుండానే వీటిని వినియోగించిన సందర్భాలు కూడా ఉన్నాయి. సాఫల్య వైఫల్యాలను అమెరికా గమనంలోకి తీసుకుంటున్నదా లేదా అనే సంశయం కూడా లేకపోలేదు. ఎందుకంటే ఈ మొత్తం ఆంక్షలవల్ల నెరవేరిన ప్రయోజనాలు ఆశించిన లక్ష్యాల్లో 34 శాతం దాటవన్నది ఆ అధ్యయన సారాంశం. ఈ ఆంక్షలు వికటించిన సందర్భాలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఇరాక్‌లో రసాయన ఆయుధాలున్నాయని ప్రపంచాన్ని నమ్మించి ఆ దేశంపై దండెత్తిన అమెరికా అంతకుముందూ ఆ తర్వాత దాన్ని ఆంక్షల చక్రబంధంలో బంధించింది. అందువల్ల పసిపిల్లలకు పాలడబ్బాలు మొదలుకొని ప్రాణావసరమైన ఔషధాల వరకూ ఎన్నో నిత్యావసరాలు కరువై లక్షలమంది మృత్యువాత పడ్డారు.తాను ఆంక్షలు విధించటంతో సరిపెట్టక మిత్రులైన పాశ్చాత్య దేశాలను కలుపుకోవటం అమెరికా విధానం. అంతా అయినాక, ఇరాక్ పాలకుడు సద్దాం హుస్సేన్ ఉసురు తీశాక అక్కడ రసాయన ఆయుధాలున్నాయనటం పచ్చి అబద్ధమని తేలింది. మరి లక్షలమంది జనం ఉసురు తీసిన పాపం ఎవరిది? ఇరాన్‌లో సరేసరి... అక్కడ తన అనుకూలుడైన ఇరాన్ షా పదవీ భ్రష్టుడైంది మొదలుకొని ఆంక్షల పరంపర కొనసాగిస్తూనే ఉంది. ఇందువల్ల మన దేశం సైతం ఆర్థికంగా ఎంతో నష్టపోవాల్సి వచ్చింది. అందుకే ఈ అర్థరహిత ఆంక్షల్ని దాటుకుని, నష్టం కనిష్ట స్థాయిలో ఉండేలా తెలివిగా వ్యవహరించే దేశాల సంఖ్య కూడా పెరుగుతూ వస్తోంది.ఉదాహరణకు 2017–2021 మధ్య యూరప్ దేశాలకు రష్యాతో ఉన్న వాణిజ్యం ఉక్రెయిన్ యుద్ధం తర్వాత 5 శాతం తగ్గింది. అదే సమయంలో రష్యాకు ఆర్మేనియా, యూఏఈ, కజఖ్‌స్తాన్, ఉజ్బెకిస్తాన్, హాంకాంగ్‌లతో వాణిజ్యం పెరిగింది. మరోపక్క ఈ దేశాలన్నిటితో యూరప్ దేశాల వాణిజ్యం ఎన్నో రెట్లు పెరిగింది. అంటే రష్యానుంచి కొనుగోలు చేస్తున్న సరుకంతా ఈ దేశాలు యూరప్ దేశాలకు తరలిస్తున్నాయి. ఇక ఆంక్షల ప్రయోజనం ఏం నెరవేరినట్టు? రష్యా నుంచి మన ముడి చమురు దిగుమతులు భారీగా పెరగటం, యూరప్ దేశాలకు శుద్ధిచేసిన చమురునూ, గ్యాస్‌నూ మన దేశం విక్రయించటం ఇటీవలి ముచ్చట.అసలు ఆంక్షల వల్ల ఒరిగేది లేకపోగా నష్టం ఉంటుందని అమెరికా గుర్తించకపోవటం ఆశ్చర్యం కలిగిస్తుంది. భారత్ మిత్రదేశం.అసలే అమెరికాలో స్థిరపడిన ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడు గురుపత్వంత్ సింగ్ పన్నూ హత్యకు కుట్ర విషయంలో ఇటీవల సంబంధాలు దెబ్బతిన్నాయి. అవి మరింత దిగజారేలా ఆంక్షలకు దిగటం నిజంగా ప్రయోజనాన్ని ఆశించా లేక నాలుగురోజుల్లో జరగబోయే అధ్యక్ష ఎన్నికల్లో గొప్పలు చాటుకోవటానికా అన్నది అర్థంకాని విషయం. ఒకపక్క ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్రను నిలువరించటం కోసమని తనకు తోచినట్టు చేసుకుపోతున్న అమెరికా... గాజా, వెస్ట్‌బ్యాంక్, లెబనాన్‌లలో రోజూ వందలమందిని హతమారుస్తున్న ఇజ్రాయెల్ విషయంలో ఎందుకు నోరెత్తటం లేదు? తనవరకూ అమలు చేసుకుంటూ పోతానంటే అమెరికా విధించిన ఆంక్షలపై ఎవరికీ పెద్దగా అభ్యంతరం ఉండదు. కానీ అదే పని అందరూ చేయాలని శాసించటం తెలివితక్కువతనం. ఈ ఇంగితజ్ఞానం అమెరికాకు ఎప్పటికి అలవడుతుందో?!

# రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

రాయల్ జర్నలిజం,అమృతలూరు : నవంబర్ 02 రాష్ట్రంలో అధ్వాన్న పరిస్థితికి దారి తీసిన రోడ్ల నిర్మాణానికి ప్రత్యేక కార్యాచరణతో రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు వేమూరు ఎమ్మెల్యే నక్క ఆనందబాబు తెలియజేశారు, మిషన్ పార్ట్ హెూల్ ఫ్రీ ఏపీ గుంతలు రహిత రోడ్ల ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న జంపని మూల్పూరు రహదారి నిర్మాణ పనులను శనివారం ఎమ్మెల్యే ఆనందబాబు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజలు 10 కిలోమీటర్లు ప్రయాణించలేని పరిస్థితిలో రోడ్లు దాపురించాయన్నారు గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో రోడ్ల నిర్మాణం చేపట్టక అధ్వాన్న రహదారులుగా గుంతల మయంగా తయారయ్యాయనివిమర్శించారు, అటువంటి పరిస్థితుల నుండి రహదారులను పునర్నిర్మాణం చేసుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

తొలి విడతగా 800 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు గుర్తు చేశారు, గత ప్రభుత్వం రాష్ట్రాన్ని పూర్తిగా ఆర్థికంగా దివాలా తీయించిందని అ పరిస్థితుల నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించేందుకు పనిచేస్తున్నారని తెలియజేశారు, జనవరి నాటికి రాష్ట్రంలో అన్ని రోడ్ల మనుమతి పనులు చేయటం జరుగుతుందన్నారు, రోడ్డు నిర్మాణ పనులను పటిష్టంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు కార్యక్రమంలో, టిడిపి నాయకులు గ్రేస్ ఫౌండేషన్ అధినేత కైతే పల్లి షాలెం రాజు, మాజీ జెడ్పిటిసి శరణగిరి రాజేంద్రప్రసాద్, మొవ్వ శ్రీనివాసరావు,దాది లక్ష్మణరావు, జనసేన పార్టీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి జీవనోపాధి కల్పించాలి





రాయల్ జర్నలిజం (బాపట్ల ,)నవంబర్ 02:ఉపాధి హామీ పథకం ద్వారా అర్హులైన ప్రతి పేదవానికి జీవనోపాధి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. జిల్లా అభివృద్ధి సమీక్షా కమిటీ సమావేశం ఈనెల 5వ తేదీన ఉన్నందున ముందస్తుగా జిల్లా అధికారులతో శనివారం స్థానిక కలెక్టర్ కలెక్టరేట్ లో ఆయన సమీక్ష నిర్వహించారు.ఉపాధి హామీ పథకం అనుసంధానంతో బాపట్ల జిల్లాలోని తీర ప్రాంతాలన్నిటిలో విస్తృతంగా మొక్కలు నాటి ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలపాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. పచ్చదనం, పరిశుభ్రత పాటించేలా డ్వామా, అటవీ, పంచాయతీ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్రంలో ప్రయోగాత్మకంగా ఈ కార్యక్రమం ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మార్గ నిర్దేశం చేశారు. ఉపాధి హామీ పథకం ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమా లు అన్ని ప్రాంతాలకు సమంగా ఉండేలా చూడాలన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణానికి అధిక ప్రాధాన్యతని వ్వాలన్నారు. జిల్లాలో పంట కాల్వల మరమ్మతులకు మంజూరైన పనులు వేగంగా పూర్తి చేయాలన్నారు. కెడబ్ల్యూడి, ఎన్ ఎస్ పి కింద జిల్లాకు మంజూరైన రూ.14 కోట్లతో పనులు ప్రారంభించాలన్నారు. జిల్లాకు 50,415 గృహాలు మంజూరు కాగా, 16,362 గృహాలు పూర్తయ్యాయన్నారు. వంద రోజుల్లో 3,064 గృహాలను డిసెంబర్ నెలాఖరికి పూర్తి చేయాలని లక్ష్యంగా పనులు చేయాలన్నారు. 19,790 ఎన్టీఆర్ గృహాల లబ్ధిదారులకు నిలిచిన నిధులను ఇవ్వడానికి సర్వే ప్రక్రియ వేగంగా పూర్తి చేయాలన్నారు. టిడ్కో గృహాల నిర్మాణంపై సమగ్ర ప్రణాళికలు రూపొందించి నివేదించాలన్నారు.పట్టణ, గ్రామీణ ప్రాంతాల న్నింటిలోని ప్రతి ఇంటికి తాగునీటిని పుష్కలంగా సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. ప్రాథమిక అవసరాలైన వాటిపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. 14,603 మరుగుదొడ్లు నిర్మించాలని లక్ష్యం కాగా, ప్రస్తుతం 4,433 మరుగుదొడ్లు నిర్మించడంపై ఆరా తీశారు. సత్వరమే ఈ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం కింద మంజూరైన రూ.42.8 కోట్ల నిధులతో 1,197 పనులు ప్రారంభించాలన్నారు. గ్రామ పంచాయితీలలో చెత్త సంపద కేంద్రాలు పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలన్నారు. గ్రామాలలో చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేసినా, చెత్తను డంపింగ్ చేసి కాల్చినా అధికారులే బాధ్యులవుతారన్నారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరం చేపట్టాలన్నారు. అన్నా క్యాంటీన్ లు సమర్థంగా నిర్వహించేలా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. సమస్యలు ఉత్పన్నం గాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి, చీరాల మున్సిపల్ కమిషనర్ గైర్హాజరు పై ఛార్జ్ మెమో ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సి పి ఓ శ్రీనివాసరావు, అనుబంధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బారక్ పూర్ తిరుగుబాటు ద్విశతాబ్ది ఉత్సవాలు



రాయల్ జర్నలిజం (బాపట్ల ,)నవంబర్ 02: ఆం గ్లేయుల ఆరాచకాలకు హూవ్యతిరేకంగా దేశంలో జరిగిన మొట్టమొదటి పోరాటం 'బారక్ పూర్ తిరుగు బాటు'. ఇది భారత స్వాతంత్రోద్యమ పోరాటంలో మహెూజ్వల ఘట్టం. ఈ తిరుగుబాటే హూప్రథమ స్వాత ంత్ర్య సంగ్రామానికి నాందీ ప్రస్తావనగా నిలిచింది. తిరు గుబాటు నాయకుడు భింది తివారిని ఆంగ్లే యులు అతి కిరాతకంగా ఉరితీశారు. తిరుగు బాటులో అసువులు బాసిన వారందరి రుణం మనం తీర్చుకో లేనిది. వారి త్యాగం నిరూపమా నమైనది.బారక్ పూర్ తిరుగుబాటు ద్విశతాబ్ది ఉత్సవాలు శనివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో ఆహార శాస్త్ర సాంకేతిక కళాశాలలో జరిగాయి. కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం సర్దార్ బేగ్ అధ్యక్షత వహించారు. ముఖ్యఅతి థిగా సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రాజా డిబేరో పాల్గొన్నారు. తొలుత బిందీ తివారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చా రు. బార క్ పూర్ తిరుగుబాటు పై ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హూజరిపిన వ్యాస రచన పోటీలలో విజే తలకు బహు మతి ప్రదానం చేశారు. ప్రథమ బహుమతిని హూషేక్ సం జయ్ సుల్తానా, ద్వితీయ బహుమతిని యు. రూపవతి గెలుచు కున్నారు. హూఫోరం కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లా డుతూ విద్యార్థులు చరిత్ర తెలుసుకొని, స్ఫూర్తి పొంది,, దేశం కోసం త్యాగాలు చేయాలని పిలుపునిచ్చారు. కార్య క్రమంలో అధ్యా పకులు డాక్టరు సోమశేఖర రావు, డాక్టర్ గౌతమి, డాక్టర్ బ్లెస్సి సాగర్, హూవంకాయలపాటి హరిబాబు, భార్గవ్, చినభూషణం, సత్యనారాయణ రాజు ఇంకా విద్యార్థులు పాల్గొన్నారు.

# మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం... కూటమితోనే సాధ్యం.. ఎమ్మెల్యే బూర్ల





రాయల్ జర్నలిజం (కాకుమాను): రాష్ట్రవ్యాప్తంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి వర్యులు శ్రీ పవన్ కళ్యాణ్ , పురందరేశ్వరి, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీలు ప్రకటించిన విధంగా రాష్ట్రవ్యాప్తంగ రోడ్లు మరమ్మత్తుల భాగంగా మండల పరిధిలోని రేటూరు గ్రామంలో శనివారం రోడ్ల శంకుస్థాపన కార్యక్రమం ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు నిర్వహించారు. ఈ సందర్భంగా బూర్ల రామాంజనేయులు మాట్లాడుతూ ఇచ్చిన మాటకు కట్టుబడి రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్న కూటమి ప్రభుత్వంకు నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి వర్యులు పవన్ కళ్యాణ్ , పురందరేశ్వరికి ధన్యవాదాలు తెలియజేశారు, కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తుందని గత వైసిపి ప్రభుత్వంలో ఒక్క రోడ్డు కూడా మరమ్మత్తు నోచుకోలేదని అందువల్లనే రాష్ట్రవ్యాప్తంగా ఈ దుస్థితి పట్టిందని నేటి నుంచి రాష్ట్రంలో రోడ్ల రూపురేఖలు మారుతు ఉన్నాయని అదేవిధంగా ప్రతిపాడు నియోజకవర్గంలో ప్రతి ఆర్ అండ్ బి రోడ్డు మరమ్మతులు జరుగుతాయని తెలియజేశారు. జరిగిన ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ , జనసేన , కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.


# రాయల్ మెరైన్ సి ఫుడ్ ప్రాసెస్ సింగ్ యూనిట్లో 110 మందికి అస్వస్థత



రాయల్ జర్నలిజం (నిజాంపట్నం),నవంబర్ 02: సీ ఫుడ్ ప్రాసెస్ సింగ్ యూనిట్ లో జరిగిన ప్రమాదంలో అస్వస్థత గురైన వారందరికీ ప్రభుత్వమే మెరుగైన వైద్యం అందిస్తుందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు.నిజాంపట్నం మండలం గోకర్ణమఠంలోని రాయల్ మెరైన్ సి ఫుడ్ ప్రాసెస్ సింగ్ యూనిట్ లో శనివారం ప్రమాదం జరిగింది. ప్రమాద దుర్ఘటనపై సమాచారం తెలుసుకున్న కలెక్టర్ హుటా హుటీనా 108 అంబులెన్స్ వాహనాలను నిజాంపట్నం తరలించాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. సహాయక చర్యల నిమిత్తం రేపల్లె ఆర్డిఓ ను అప్రమత్తం చేశారు. వెను వెంటనే అక్కడకు చేరుకున్నారు. అస్వస్థతకు గురైన వారిని అంబులెన్స్ లో తరలిస్తుండగా వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అప్పటికే నిజాంపట్నంలోని ఏరియా వైద్యశాలలో వైద్యం పొందుతున్న వారి వద్దకు వెళ్లి పరామర్శించారు. ప్రజల ప్రాణాలను కాపాడడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఏ ఒక్కరి ప్రాణాలకు హాని ఉండదని, వైద్యానికి అయ్యే ఖర్చు అంతా పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుందని వారందరికీ కొండంత భరోసా ఇచ్చారు. సమీపంలోని వైద్యశాలల వైద్యులు, సిబ్బందిని అక్కడికి పిలిపించారు. నూట పదిమందిని ఆసుపత్రికి తరలించగా అందులో 25 మంది ఆరోగ్యం బాగానే ఉండడంతో వారిని ఇళ్లకు పంపి వేశారు. 54 మందికి ప్రథమ చికిత్స ఇవ్వడంతో వారి ఆరోగ్యం కుదుట పడిందని, ఆస్పత్రి వద్దనే ఉంచామని వైద్యులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. 31 మందిని ఇన్ పేషెంట్లుగా చేర్చి వైద్యం అందిస్తున్నామని, నలుగురు తీవ్ర అస్వస్థతకు గురవడంతో గుంటూరు తరలించామన్నారు. వారిలో ఇద్దరూ ప్రైవేట్ వైద్యశాలలో చేర్చాలని కోరడంతో ఆ ఖర్చంత ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. బాధితులైన వారందరికి మెరుగైన వైద్యం అందించాలని ఆయన ఆదేశించారు.ప్రమాద దుర్ఘటనపై తక్షణమే విచారించాలని, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించినట్లు జిల్లా కలెక్టర్ వెంకట మురళి తెలిపారు. విచారణ బృందం పరిశీలన, పోలీసులు దర్యాప్తు చేస్తారని చెప్పారు. ఎక్కడైనా నిర్లిప్తం ఉంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రోజువారి కార్యక్రమంలో భాగంగా యూనిట్ లో పనిచేయడానికి పని వారంతా రాగానే దట్టంగా పొగలు కమ్ముకోవడంతో శ్వాస అందక కొందరు అస్వస్థతకు గురయ్యారన్నారు. యూనిట్ లో పరిశుభ్ర పరిచే కార్యక్రమంలో వీరంతా అస్వస్థతకు గురైనట్లు బాధితులు చెబుతున్నారని వివరించారు. రాయల్ మెరైన్ సీ ఫుడ్ ప్రాసెస్ యూనిట్ లో చాలా చిన్న ప్రమాదం మాత్రమే జరిగిందని కలెక్టర్ చెప్పారు. అక్కడ పని చేసే వారి కుటుంబ సభ్యులు ఎవరూ భయపడాల్సిన పని లేదన్నారు. బాధితులకు అవసరమైన వైద్యం, తాగునీరు, మందులు అందుబాటులో లేకపోతే తెప్పించి ప్రత్యేక వైద్యం అందిస్తామన్నారు. ప్రభుత్వ యంత్రాంగమంతా ఇక్కడే ఉండి పరిస్థితులను పర్యవేక్షిస్తుందన్నారు. శ్వాస తీసుకోవడం కొంచెం ఇబ్బందిగా ఉండటం వల్లనే నలుగురిని గుంటూరు తరలించామన్నారు. ఎవరి ప్రాణాలకు హాని లేదన్నారు.ఆయన వెంట జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, డి సి హెచ్ ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ శేషుబాబు, రేపల్లె ఆర్డిఓ రామలక్ష్మి, వివిధ శాఖల అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రతి గ్రామం లో గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి

రాయల్ జర్నలిజం,రాయచోటి, నవంబర్ 2:ప్రతి గ్రామంలో గుంతలు పడిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి రోడ్ల రూపురేఖలు మార్చడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ పేర్కొన్నారు.శనివారం సంబేపల్లి మండలంలోని సంబేపల్లిలో ఆయన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరితో కలిసి గుంతలు లేని రోడ్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. గతంలో రోడ్లు గుంతలు పడి ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారిని ఇకనుంచి పాదచారులు, వాహనదారులు రోడ్ల పైన వెళ్లేటప్పుడు ప్రశాంతంగా రోడ్ల పైన వెళ్లేందుకు గుంతలు లేని రోడ్లు కార్యక్రమం ద్వారా రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇందుకు ప్రజలు ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.గతంలో ఇల్లు నిర్మించుకోవాలంటే ఇసుక సమస్యతో ప్రజలు నానా ఇబ్బందులు ఎదుర్కొనే వారని అలాంటి సమస్యను ప్రభుత్వం




పూర్తిగా పరిష్కరించడం జరిగిందన్నారు. గతంలో ఇసుక అమ్ముకునేవారని నేడు అడిగిన ప్రతి ఒక్కరికి ఇసుకను ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. ట్రాక్టర్ల ద్వారా ఇసుక రవాణా చేసుకునేందుకు ప్రభుత్వం పూర్తి స్వేచ్ఛని ఇవ్వడం జరిగిందని అధికారులు గానీ పోలీసులు గానీ ఎవరు కూడా ట్రాక్టర్ల ద్వారా వెళ్లే ఇసుక బండ్లను ఆపకూడదన్నారు. నియోజకవర్గంలో చాలామంది పెన్షన్లకు అర్హులు ఉన్నారని అర్హులందరికీ నూతన పెన్షన్లు మంజూరు చేసేందుకు క్యాబినెట్ ఆమోదించడం జరిగిందన్నారు. త్వరలో అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త పింఛన్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.రాయచోటి నియోజకవర్గంలోని పలు గ్రామాలలో ప్రజలు స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రతి గ్రామంలో స్మశాన వాటిక నిర్మించేందుకు సంబంధిత తహసిల్దార్ తో మాట్లాడి స్మశాన వాటికకు స్థలాన్ని గుర్తించాలని మంత్రి జిల్లా కలెక్టర్కు సూచించారు. ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని ఇలాంటి ప్రభుత్వం పది కాలాల పాటు ఉండేందుకు ప్రజలు సహకరించాలన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా గుంతలు లేని రోడ్లు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం ద్వారా ప్రతి గ్రామంలో మరమ్మతులకు గురైన రోడ్లను సరిచేసి వాహనదారులు, పాదచారులు ప్రశాంతంగా రోడ్ల పైన వెళ్లే విధంగా రోడ్లకు మరమ్మతులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు.

# దీపావళి కానుకగా మోడీ కీలక ప్రకటన.. వారికి రూ.5 లక్షల ఉచిత బీమా



న్యూఢిల్లీ : ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన అందుబాటులోకి వచ్చింది. తొమ్మిదో ఆయుర్వేద దినోత్సవం, ధన్వంతరి జయంతిలను పురస్కరించుకుని ప్రధాని నరేంద్ర మోదీ ఈ పథకాన్ని పథకాన్ని లాంఛనంగా విస్తరించారు. ఈ పథకం కింద 70 ఏళ్లు దాటిన వృద్ధులకు వారి ఆర్థిక స్థితిగతులతో ఎలాంటి సంబంధం లేకుండా రూ. 5 లక్షల ఆరోగ్య బీమా లభిస్తుంది. ఈ పథకాన్ని ఎలా దరఖాస్తు చేసుకోవాలి? ఎలాంటి పత్రాలు కావాలో చూద్దాం. ఇప్పుడు 70 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న వృద్ధులందరూ ఈ పథకం ప్రయోజనం పొందుతారు. వీరందరికీ ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం కింద ఐదు లక్షల వరకు ఉచిత చికిత్స లభిస్తుంది. ఐదు లక్షల వరకు బీమా పథకం ప్రయోజనం ప్రతి సంవత్సరం అందుబాటులో ఉంటుంది.

**ప్లాన్ ఏమిటి?**


ఆయుష్మాన్ భారత్ ప్రధాన్ మంత్రి జన్ ఆరోగ్య యోజన పథకం 70 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ వయస్సు గల సీనియర్ సిటిజన్ల కోసం. దానికి ఎలాంటి ఆదాయం అవసరం లేదు. ఏదైనా ఆదాయ వర్గానికి చెందిన వ్యక్తి ఈ పథకం ప్రయోజనాన్ని పొందుతారు. అలాగే ఇప్పటికే ఈ పథకం ద్వారా లబ్ధి పొందుతున్న కుటుంబాలు, కుటుంబంలోని వృద్ధులకు ఏడాదికి రూ. 5 లక్షల వరకు ప్రత్యేక చికిత్సను అందజేస్తారు. దేశంలోని దాదాపు 4.5 కోట్ల కుటుంబాలకు చెందిన 6 కోట్ల మందికి పైగా వృద్ధులకు ఇది లబ్ధి చేకూరుస్తుంది. ఇప్పటి వరకు ఈ పథకం తక్కువ ఆదాయ వర్గ కుటుంబాలకు మాత్రమే వర్తిస్తుంది. కానీ సీనియర్ సిటిజన్ల కోసం ప్రారంభించిన ఈ పథకానికి ఎటువంటి ఆదాయ పరిమితి ఉండదు.

**ఈ పథకం ప్రయోజనాలు:** ఆయుష్మాన్ యోజన అమలు చేయని కుటుంబాలకు అక్టోబర్ 29 నుంచి ప్రత్యేక కార్డు లభిస్తుంది. ఢిల్లీలో జరిగిన ఓ కార్యక్రమంలో ప్రతినిధి పద్ధతిలో కొంతమంది సీనియర్ సభ్యులకు ప్రధాని నరేంద్ర మోదీ ఆయుష్మాన్ కార్డులను అందజేశారు. BIS పోర్టల్ https://bis.pmjay.gov.in లేదా ఆయుష్మాన్ యాప్ ద్వారా ఆయుష్మాన్ కార్డ్ పొందవచ్చు. దాని కోసం, వృద్ధులు తమ ఆధార్ కార్డు, కేవైసీని కూడా అప్‌డేట్ చేయాలి. ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ కలిగి ఉన్న సీనియర్‌లు ప్రైవేట్, ఆయుష్మాన్ భారత్ యోజన బీమాను ఎంచుకునే అవకాశం ఉంటుంది. ఇందులో చేరాలంటే ఆధార్‌తోపాటు మొబైల్ నంబర్, ఇతర వివరాలు అవసరం.

**ఆస్పత్రుల జాబితా తెలుసుకోవడం ఎలా?**

ఆయుష్మాన్ భారత్ పథకం కింద సుమారు 30 వేల ఆస్పత్రులు దేశవ్యాప్తంగా నమోదై ఉన్నాయి. ఇందులో కొన్ని కార్పొరేట్ ఆస్పత్రులు కూడా ఉన్నాయి. ఎంప్యానెల్డ్ ఆస్పత్రుల జాబితా dashboard.pmjay.gov.in వెబ్‌సైట్‌లో లభిస్తుంది.

# మార్చురీ నుంచి వింత శబ్దాలు.. ఏంటా అని చూడగా.. బాబోయ్..




అమరావతి :రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు చనిపోయాడని నిర్ధారించుకొన్న వైద్యులు శవపరీక్షకు సిద్ధమయ్యారు. పంచనామా చేసేందుకు డెడ్‌బాడీని స్ట్రెచరుపై మార్చురీకి తరలిస్తుండగా ఆ యువకుడిలో ఒక్కసారిగా చలనం వచ్చింది. తాను బతికే ఉన్నట్లు కేక వేయడంతో ఒక్కసారిగా అందరూ ఖంగుతిన్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని మేరఠ్ వైద్య కళాశాలలో ఈ ఘటన జరిగింది. మీరట్ జిల్లా గోట్కా గ్రామానికి చెందిన షగుణ్‌శర్మ తన సోదరుడితో కలిసి బుధవారం రాత్రి బైకుపై ఖతౌలీ వైపు వెళుతుండగా.. వేగంగా వచ్చిన మరో వాహనం వీరి బైక్‌ను ఢీకొట్టింది. సోదరులిద్దరూ తీవ్రంగా గాయపడ్డారు. షగుణ్‌శర్మ పరిస్థితి విషమంగా ఉండటంతో మీరట్ వైద్య కళాశాలకు తరలించారు. అక్కడి వైద్యులు షగుణ్‌కు చికిత్స అందించాక.. చనిపోయినట్లు ప్రకటించారు. మార్చురీకి తరలించే ఏర్పాట్లు పూర్తయ్యాయి. పంచనామా చేస్తున్న దశలో షగుణ్‌లో కదలిక వచ్చి "సార్! నేను బతికే ఉన్నా" అని వైద్యుడితో చెప్పాడు. అవాక్కైన వైద్యులు షగుణ్‌ను మళ్లీ ఎమర్జెన్సీ వార్డుకు తరలించారు. ఈ ఘటనపై మేరఠ్ వైద్య కళాశాల ప్రిన్సిపల్ విచారణకు ఆదేశించారు.

# నా ఫీజు వంద కోట్లు – ప్రశాంత్ కిషోర్ సంచలన ప్రకటన !



న్యూఢిల్లీ : ప్రముఖ రాజకీయ వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ ఫీజు ఎంత అన్నదానిపై రకరకాల విశ్లేషణలు ఉన్నాయి. అయితే ఆయన మాత్రం ఎప్పుడూ బయట పెట్టలేదు. తాజాగా బీహార్లో జరుగుతున్న ఉప ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ స్థాపించిన జన సురాజ్ పార్టీ తరపున అభ్యర్థుల్ని నిలబెట్టారు. ఈ సందర్భంగా జరిగిన ప్రచారంలో ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. తన వద్ద ప్రచారానికి కూడా డబ్బులు లేవని ఇతర పార్టీలు చేస్తున్న ప్రచారాన్ని ఆయన తప్పి కొడుతున్నారు. తనది కొత్త పార్టీ కావొచ్చు కానీ తనకు నిధుల సమస్య లేదన్నారు. తాను ఒక్క రాజకీయ పార్టీకి ఒక్క ఎన్నికల సమయంలో సలహాలిస్తే రూ. వంద కోట్లు తీసుకుంటానన్నారు. ఇది స్టార్టింగ్ మాత్రమేనని స్పష్టం చేశారు. ఇప్పటి వరకూ ప్రశాంత్ కిషోర్ ఫీజు ఎంత అన్నదానిపై ఎవరికీ స్పష్టత లేదు. ఆయన సేవలు తీసుకున్న పార్టీలు ప్రకటించలేదు. ఆయన స్థాపించిన ఐ ప్యాక్ కూడా ఎప్పుడూ చెప్పలేదు. కానీ ఆయన చాలా కాస్ట్లీ వ్యూహకర్త అని మాత్రం అందరికీ తెలుసు. ఇప్పుడు తన సలహాల విలువ ప్రారంభమే వంద కోట్లు ఉంటుందని ప్రకటించారు. 2014లో బీజేపీ కోసం ఇండియన్ పొలిటికల్ యాక్షన్ కమిటీ పని చేసింది. తర్వాత వివిధ రాజకీయ పార్టీలకు పని చేసింది. అత్యధిక స్ట్రైక్ రేట్ ఉన్న కంపెనీగా ఐ ప్యాక్ పేరు తెచ్చుకుంది. అయితే సొంతంగా రాజకీయాల్లోకి వచ్చేందుకు ఐ ప్యాక్ నుంచి ప్రశాంత్ కిషోర్ బయటకు వచ్చారు. అనేక రాష్ట్రాల్లో ఆయన రాజకీయ వ్యూహాలు విజయవంతమయ్యాయి. అందుకే ఆయన సహాలు తీసుకునేందుకు ఎక్కువ మంది ఆసక్తి చూపిస్తారు గత బెంగాల్, తమిళనాడు ఎన్నికల తర్వాత ఆయన బీహార్ రాజకీయాలపై దృష్టిపెట్టారు. జన సురాజ్ అనే సంస్థను స్థాపించిపాదయాత్ర చేశారు. దాన్నే రాజకీయ పార్టీగా మార్చారు. ఇప్పుడు ఉపఎన్నికల్లోనూ పోటీ చేస్తున్నారు. జన సురాజ్ పార్టీ తరపున ఇప్పటికే ఓ ఎమ్మెల్సీ కూడా గెలిచారు. ఇటీవల పార్లమెంట్ ఎన్నికల సమయంలో ఆయన ఎవరికీ స్ట్రాటజిస్టుగా పని చేయలేదు. ఐ ప్యాక్ నుంచి ఆయన బయటకు వచ్చేయడంతో ఆయన సంస్థ మాత్రం ఏపీలో వైసీపీకి పని చేసింది. కానీ ప్రశాంత్ కిషోర్ మాత్రం టీడీపీకి సలహాలిచ్చారన్న ప్రచారం ఉంది. సలహాలు ఇచ్చారోలేదో కానీ ఆయన తన అంచనాలను ఎన్నికలకు ముందు పదేపదే చెప్పారు. జగన్మోహన్ రెడ్డి ఘోరమైన ఓటమిని చూడబోతున్నారని చెప్పారు. అదే నిజమైంది. మొత్తంగా ప్రశాంత్ కిషోర్ సలహాలు కనీసం రూ. వందకోట్లు అని అర్థం చేసుకోవచ్చు.

# అమరావతిలో రియల్ ఎస్టేట్ బూమ్.. ఎక్కువ మంది వీటిపైనే పెట్టుబడి పెడుతున్నారట!





అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రియల్ ఎస్టేట్‌కు మళ్లీ మంచి రోజులు వచ్చాయనే టాక్ వినిపిస్తోంది. అందుకు కారణం.. అమరావతిలో మళ్లీ పనులు ప్రారంభం కావడమేనని చెబుతున్నారు. గతంలో అమరావతి ప్రాంతంలో భూముల ధరలు పడిపోయాయి. ఎక్కువ రియల్ ఎస్టేట్ వ్యాపారం జరగలేదు. కానీ.. గిడిచిన రెండు నెలలుగా భూ క్రయవిక్రయాలు క్రమంగా పెరుగుతున్నాయి. అమరావతి ప్రాంతంలో భూమి లేని వారు కొత్తగా కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. కేవలం ఏపీ నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు వచ్చి భూమిని కొనుగోలు చేస్తున్నారు. ముఖ్యంగా విజయవాడ– గుంటూరు మధ్యలో భూములు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపిస్తున్నారు. అలాగే కృష్ణా నది తీరం వెంట భూముల ధరలు అమాంతం పెరిగాయి. గతంలో ఎకరం రూ. 30 లక్షలు ఉంటే.. ఇప్పుడు మూడింతలు పెరిగిందని వ్యాపారులు చెబుతున్నారు. ఇక్కడ భూములు ఉన్నవారు ఇప్పుడు ఎక్కువగా లగ్జరీ విల్లాలపై ఫోకస్ పెడుతున్నారు. లగ్జరీ విల్లాలు నిర్మించి విక్రయించాలని ప్లాన్ చేస్తున్నారు. ఇప్పుడు ఎక్కువమంది లగ్జరీ విల్లాలపై పెట్టుబడి పెట్టడానికి ఆసక్తి చూపిస్తున్నారు. రియల్టర్లతో అగ్రిమెంట్ చేసుకొని.. విల్లాల నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నారు. భవిష్యత్తులో వీటికి డిమాండ్ ఎక్కువ ఉంటుందని ఆశిస్తున్నారు. అమరావతికి సమీపంలో ఆకర్షణీయమైన ప్రదేశాలు ఉన్నాయి. అలాగే ప్రభుత్వం కూడా అమరావతిపై ఫుల్ ఫోకస్ పెట్టింది. మౌలిక వసతుల కల్పనపై దృష్టి సారించింది. ఇందుకు సంబంధించిన పనులు ప్రారంభం అయ్యాయి. దీంతో ఆయా పరిసరాల్లో ఇళ్ల ప్లాట్ల ధరలు కూడా పెరిగిపోయాయి. 2024 అసెంబ్లీ ఎన్నికలకు ముందు సెంటున్నర స్థలం రూ. 13 లక్షలు చెప్పిన వారు.. ఇప్పుడు రూ. 20 లక్షల పైనే చెబుతున్నారు.

**ఓఆర్ఆర్‌తో..**

అమరావతి ప్రాంతంలోని 22 మండలాలు, 87 గ్రామాల మీదుగా ఓఆర్ఆర్ నిర్మాణం కానుందని తెలుస్తోంది. దీంతో ఆయా గ్రామాల్లో భూములకు ధరలు భారీగా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణా, ఏలూరు, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో భూముల ధరలకు రెక్కలు రానున్నాయి. విజయవాడ చుట్టుపక్కల ఉన్న మైలవరం, గన్నవరం, నూజివీడు, గుడివాడ, మంగళగిరి, తాడికొండ, పొన్నూరు, పెడన, మచిలీపట్నం, దెందూలూరు నియోజకవర్గాల్లోని భూముల ధరలు పెరిగే అవకాశం ఉంది. దీంతో ఈ ప్రాంతాల్లోనూ కొనుగోళ్లు ఊపందుకున్నాయి. అమరావతి రైల్వే లైన్‌కు కేంద్ర కేబినెట్ ఇటీవలే ఆమోదం తెలిపింది. కృష్ణా నదిపై 3.2 కి.మీ. మేర రైల్వే వంతెన నిర్మాణం జరగనుంది. రూ. 2,245 కోట్లతో 57 కి.మీ. రైల్వేలైన్ నిర్మాణం చేపట్టనున్నారు. ఎర్రుపాలెం నుంచి అమరావతి మీదుగా.. నంబూరు వరకు కొత్త రైల్వే లైన్‌కు ఆమోదం లభించింది. దీని కారణంగా కూడా భూములకు ధరలు పెరిగాయి. ఆర్థికంగా ఇబ్బందిలేని రైతులు కాంప్లెక్స్‌లు నిర్మించేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. ఇవే కాకుండా రాజధానిలో వివిధ కేంద్ర ప్రభుత్వ సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలను నిర్మించే అవకాశం ఉంది. అటు ప్రైవేట్ సంస్థలు కూడా నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉంది. దీంతో రైతుల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. గతంలో భూములు కొన్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు భూములు చదును చేసి.. మళ్లీ వ్యాపారం మొదలుపెట్టారు.

# మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్‌పై వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు



అమరావతి : మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ పై పోలీసులకు మహిళా కమిషన్ మాజీ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ ఫిర్యాదు చేశారు. అత్యాచార బాధితుల విషయంలో మాధవ్ అసభ్యకరంగా మాట్లాడారని ఫిర్యాదులో ఆమె పేర్కొన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరుతూ విజయవాడ సీపీ రాజశేఖర్ బాబుకు కంప్లైంట్ చేశారు. ఇందుకు సంబంధించిన సాక్ష్యాధారాలను కూడా ఆమె సీపీకి అందించారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుపుతామని సీపీ ఆమెకు హామీ ఇచ్చారు. ఇకపోతే వైఎస్సార్‌సీపీకి మాజీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్ వాసిరెడ్డి పద్మ రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. తాను ఏ పార్టీలో చేరాలనేది ఇంకా నిర్ణయం తీసుకోలేదని స్పష్టం కూడా చేశారు. తాను రాజకీయాల్లో కచ్చితంగా కొనసాగుతానని చెప్పారు. వైఎస్సార్‌సీపీ అధిష్టానం ఇటీవల తీసుకున్న నిర్ణయంతో ఆమె రాజీనామా చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. వాసిరెడ్డి పద్మ ఏపీ సార్వత్రిక ఎన్నికలకు ముందు మహిళా కమిషన్ చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. అయితే ఇటీవల వైసీపీ మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను జనసేన పార్టీలో చేరిన విషయం తెలిసిందే. దీంతో ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు పదవి ఖాళీ అయింది. ఆ పదవి తనకు వస్తుందని ఆమె ఆశించారు. కానీ అలా జరగలేదు. ఎన్నికలకు ముందు కూడా ఎమ్మెల్యే సీటు ఇస్తారనే మహిళా కమిషన్ పదవికి రాజీనామా చేశారు. ఈ పరిస్థితుల దృష్ట్యా ఆమె వైసీపీకి రాజీనామా చేస్తూ జగన్‌పై కూడా సంచలన వ్యాఖ్యలు చేశారు.

# 500 ఎకరాల్లో విమానాశ్రయ అనుబంధ కంపెనీలు




భోగాపురం : భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కోసం సేకరించిన భూమిలో గత ప్రభుత్వం ఖాళీగా ఉంచిన 500 ఎకరాలను ఏం చేయాలనే దానిపై టిడిపి కూటమి ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చింది. ఇందులో విమానాశ్రయానికి సంబంధించి మౌలిక సదుపాయాలు, కంపెనీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇటీవలి ఓ సమావేశంలో కేంద్ర పౌరవిమానాయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన నాయుడు ఈ ఐదువందల ఎకరాలపై ఓ ప్రకటన చేశారు. భోగాపురం విమానాశ్రయమే కాకుండా దానికి సంబంధించిన అనుబంధ కంపెనీలు, యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. విమనాశ్రయం నిర్మాణానికి సుమారు 2700 ఎకరాలను భూసేకరణ చేశారు. గత ప్రభుత్వం హయాంలో సేకరించిన భూమిలోని 2200 ఎకరాలు మాత్రమే విమానాశ్రయ నిర్మాణానికి కేటాయించారు. మిగతా ఐదువందల ఎకరాలను గత వైసిపి ప్రభుత్వం తన వద్ద ఉంచుకొంది. ఇందులో ఐటి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు వివిధ కంపెనీలు వస్తాయని అప్పట్లో ప్రచారం జరిగింది. ఇంతలో ఎన్నికలు రావడం ప్రభుత్వం మారిన విషయం తెలిసిందే. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ విమానాశ్రయ నిర్మాణ పనులను పరిశీలించి, సమీక్ష నిర్వహించారు. ఈ ఐదువందలు ఎకరాలు గత ప్రభుత్వం విమానాశ్రయానికి ఇవ్వకుండా వదిలేసిందని చంద్రబాబుకు మాజీ పౌరవిమానాయశాఖ మంత్రి అశోక్ గజపతిరాజు తెలిపారు. అంతేకాక ఇందులో విమనాల మెయింటెనెన్స్ తదితర ఇతర అవసరాలకు ఉపయోగిస్తే బాగుంటుందని సూచించారు. దీనితో చంద్రబాబు దీనిపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగా విమానాశ్రయానికి సంబంధించి అనేక ఇతర సంస్థలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయించింది. దీనితో ఈ ప్రాంతవాసులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ప్రభుత్వం భావిస్తోంది.

**యూనివర్శితో పాటు విమానాశ్రయ అనుంబంధ సంస్థలు ఏర్పాటుకు నిర్ణయం**

అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఎయిర్ కార్గో, సర్వీసెస్‌కు సంబంధించిన మౌలిక సదుపాయాలు, అనుబంధ కంపెనీలు ఈ ఐదువందల ఎకరాల్లో ఏర్పాటు కానున్నాయని విజయవాడలో నాలుగురోజులు క్రిందట జరిగిన సమావేశంలో కేంద్ర పౌరవిమానాయుశాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు ప్రకటించారు. అంతేకాక ఎయిర్ సర్వీసెస్‌కి సంబంధించిన ప్రపంచస్థాయి యూనివర్శిటీ ఏర్పాటు చేయాలని చంద్రబాబు నిర్ణయించినట్లు వివరించారు.

# అమెరికా అలర్ట్.. అన్మోల్ బిష్ణోయ్‌ని భారత్‌కు రప్పించేందుకు రంగం సిద్ధం



ముంబయి: లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరు ఇటీవల కాలంలో దేశంలో మారుమోగిపోతోంది. ఈ సమయంలో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. లారెన్స్ సోదరుడు అన్మోల్ గురించి అమెరికా అలర్ట్ చేయడంతో అతడిని భారత్‌కు రప్పించే ప్రయత్నాలు మొదలయ్యాయి. ఈనేపథ్యంలో అతడిని భారత్‌కు తీసుకొచ్చే ప్రయత్నాలను ముంబయి పోలీసులు వేగవంతం చేశారు. కొన్ని నెలల క్రితం బాలీవుడ్ నటుడు సల్మాన్‌ఖాన్ ఇంటి బయట కాల్పుల ఘటన సహా పలు కేసుల్లో అన్మోల్‌పై ఆరోపణలు ఉన్నాయి. అలాగే ఇటీవల ముంబయిలో సంచలనం సృష్టించిన బాబా సిద్దిఖీ హత్య కేసు నిందితులతో టచ్‌లో ఉన్నట్లు పోలీసులు వెల్లడించిన సంగతి తెలిసిందే. దాంతో అతడిని భారత్‌కు రప్పించే ప్రక్రియను ప్రారంభించేందుకు అనుమతి కోరుతూ గత నెల ముంబయి పోలీసులు ప్రత్యేక న్యాయస్థానంలో పిటిషన్ వేశారు. లారెన్స్ తరఫున అన్మోల్ పలు చట్టవిరుద్ధ కార్యకలాపాల్లో భాగమయ్యాడని ఆ సందర్భంగా పోలీసులు పేర్కొన్నారు. ఈనేపథ్యంలో అన్మోల్ కదలికల గురించి అమెరికా అధికారులు ఉప్పందించడంతో ముంబయి క్రైమ్ బ్రాంచ్ అతడిని భారత్‌కు రప్పించే ప్రయత్నాలను మొదలుపెట్టిందని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. ఇక, ఈ ఏడాది ఏప్రిల్ 14న సల్మాన్‌ఖాన్ ఇంటివద్ద కాల్పుల ఘటన చోటుచేసుకుంది. దానికి బాధ్యత వహిస్తూ అన్మోల్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు పెట్టాడు. ఆ కేసు విచారణలో భాగంగా ముంబయి పోలీసులు అతడిపై లుకౌట్ నోటీసులు జారీ చేశారు. అలాగే 2022లో ప్రముఖ పంజాబీ గాయకుడు సిద్ధూ మూసేవాలా దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. ఆ కేసులోను అభియోగాలు ఎదుర్కొంటున్నాడు. అతడిపై సుమారు 18 కేసులున్నాయి. భాను పేరుతో చెలామణి అవుతున్న అన్మోల్.. నకిలీ పాస్‌పోర్టును ఉపయోగించి దేశం విడిచిపారిపోయాడు. ఈ కేసుల విచారణలో భాగంగా అన్మోల్ గురించి సమాచారం ఇచ్చినవారికి రూ. 10 లక్షల రివార్డు ఇస్తామని ఇటీవల జాతీయ దర్యాప్తు సంస్థ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఉగ్రవాదులను చంపకూడదట.. ప్రాణాలతో పట్టుకోవాలట!



శ్రీనగర్: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్థానే కారణమని ఇటీవల పదేపదే చెబుతున్న నేషనల్ కాన్ఫరెన్స్ అగ్రనేత, మాజీ ముఖ్యమంత్రి ఫరూక్ అబ్దుల్లా వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాదులను చంపకుండా, ప్రాణాలతో పట్టుకోవాలని వ్యాఖ్యానించారు. ఆయన వ్యాఖ్యలు ప్రస్తుతం రాజకీయంగా దుమారం రేపుతున్నాయి. ఉగ్రవాదులను సజీవంగా బంధించి వారిని విచారిస్తే.. ఉగ్రమూకల వ్యూహాలు తెలుస్తాయని ఆయన చెబుతున్నప్పటికీ.. విపక్ష ఎన్డీయే నుంచి తీవ్ర అభ్యంతరం వ్యక్తమవుతోంది. ఉగ్రవాదులను సజీవంగా పట్టుకునేందుకు ప్రయత్నిస్తే.. సైనికులను వాళ్లు వదిలిపెడతారా? అని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తున్నాయి. కేవలం ప్రభుత్వానికి రాజకీయంగా నష్టం వాటిల్లకుండా ఉండేందుకే ఆయన ఈ వ్యాఖ్యలు చేశారని మండిపడుతున్నాయి. శనివారం ఫరూక్ అబ్దుల్లా మీడియాతో మాట్లాడుతూ.. ఇటీవల బుద్గాంలో జరిగిన ఉగ్రదాడిపై కేంద్రం దర్యాప్తు జరపాలని డిమాండ్ చేశారు. ఈ ఎన్‌కౌంటర్‌పై ప్రజలకు ఎన్నో అనుమానాలున్నాయని, ప్రభుత్వాన్ని అస్థిర పరచాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. "ఇటీవల జరిగిన ఉగ్రదాడులు ప్రభుత్వాన్ని కూలదోయాలనే లక్ష్యంతో జరిగినట్లు ఎందుకో అనుమానంగా ఉంది. ఈ సారి ఉగ్రవాదులను హతమార్చకుండా ప్రాణాలతో పట్టుకుంటే.. వారి వెనక ఎవరున్నారో కూపీ లాగవచ్చు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏదైనా ఏజెన్సీ పని చేస్తుందేమో తెలుసుకోవచ్చు" అని ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యానించారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లో జరిగిన దాడుల మూలాలు పాకిస్థాన్‌లోనే ఉన్నప్పటికీ.. మరింత కచ్చితమైన వివరాలు తెలుసుకునేందుకు విచారణ అవసరమని ఫరూక్ అబ్దుల్లా స్పష్టం చేశారు.

**ఫరూక్ వ్యాఖ్యలను తేలిగ్గా తీసుకోవద్దు: శరద్ పవార్**

ఉగ్రవాదులను సజీవంగా పట్టుకోవాలన్న ఫరూక్ అబ్దుల్లా వ్యాఖ్యలను ఎన్‌సీపీ-ఎస్‌సీపీ చీఫ్ శరద్ పవార్ సమర్థించారు. ఫరూక్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. " ఫరూక్ అబ్దుల్లా జమ్ముకశ్మీర్‌లో చాలా సీనియర్ నేత. అక్కడి పరిస్థితులపై ఆయనకు పూర్తి అవగాహన ఉంది. మొన్నటి వరకు జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడులకు పాకిస్థానే కారణమని చెప్పిన ఆయన.. ఇవాళ ఉగ్రవాదులను ప్రాణాలతో పట్టుకొని, విచారించాలని డిమాండ్ చేస్తున్నారంటే... ఆయన వ్యాఖ్యలను కేంద్రం తేలిగ్గా తీసుకోకూడదు. ముఖ్యంగా హోం శాఖ దీనిపై లోతుగా ఆలోచించి, కసరత్తు చేయాల్సిన అవసరముంది" అని బారామతి ఎన్నికల ప్రచారంలో సూచించడం గమనార్హం.

## ఉగ్రవాదులకు సరిగ్గా బదులిస్తాం: రాజ్‌నాథ్ సింగ్



లఖ్‌నవూ: జమ్మూకశ్మీర్ లో వరుస ఉగ్ర ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పందించారు. జమ్మూకశ్మీర్ లో ఇలాంటి దాడులు దురదృష్టకరమని అన్నారు. ఉగ్రవాదులకు దీటైన బదులు ఇస్తామని హెచ్చరించారు. ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో జరిగిన మీడియా సమావేశంలో రాజ్‌నాథ్ సింగ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "జమ్మూ కశ్మీర్‌లో ఉగ్రదాడులు నిజంగా దురదృష్టకరం. గతంతో పోలిస్తే ఇటీవల కాలంలో ఈ దాడులు తగ్గుముఖం పట్టాయి. స్థానికంగా భద్రతాపరంగా ఎటువంటి లోపాలు లేవు. మన భద్రతా దళాలు అప్రమత్తంగా ఉన్నాయి. జమ్మూకశ్మీర్ వేగంగా అభివృద్ధి చెందు తోంది. అతి త్వరలోనే అక్కడ ఉగ్రవాద కార్యకలాపాలు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతాయి. ఉగ్రవాదులకు మన సైన్యం తగిన బుద్ధి చెబుతోంది. ఇప్పటివరకు ఎందరో ఉగ్రవాదులను మట్టుపెట్టాం" అని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. కాగా.. నేటి తెల్లవారుజామున బందిపోరా జిల్లాలో ఉగ్రవాదులు, భారత సైన్యానికి మధ్య ఎదురు కాల్పులు జరిగినట్లు అధికారులు వెల్లడించారు. అంతకుముందు.. అఖ్నూర్ సెక్టార్‌లో ఆర్మీ వాహనం పై ఉగ్రవాదులు కాల్పులు జరిపారు. ఇటీవల కాలంలో వరుసగా జరుగుతోన్న ఈ ఘటనలపై ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ క్రమంలోనే అనంతనాగ్ జిల్లాలో ఇద్దరు ఉగ్రవాదులను సైన్యం మట్టుబెట్టింది.

## బాలుర వసతి గృహాన్ని సందర్శన



ఏలూరు,రాయల్ జర్నలిజం నవంబర్ 02:రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల ప్రకారం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.పురుషోత్తం కుమార్ ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె. రత్న ప్రసాద్ ఏలూరు శనివారపు పేటలోని బాలుర వసతి గృహాన్ని శనివారం సందర్శించి, వసతి గృహాల పరిశుభ్రత, నిర్వహణను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూవిద్యార్థులకు అందించే ఆహార నాణ్యతలో రాజీ పడవద్దని, బాల్యంలో మంచి పోషక ఆహారాన్ని అందించాల్సిన బాధ్యత వ్యవస్థలపై ఉందని సూచించారు, అలాగే విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించి వారి మానసిక ఆరోగ్య పరిరక్షణకు మానసిక వికాసాన్ని పెంపొందించేలాగా చూడాలని సూచించారు. డిసెంబర్ 14వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నారని ఈ జాతీయ లోక్ అదాలత్ నందు రాజీయోగ్యమైన అన్ని సివిల్ మరియు క్రిమినల్ కేసులను రాజీ చేసుకోవచ్చు అని ఈ అవకాశాన్ని వినియోగించుకుని కక్షి దారులు కేసుల నుండి విముక్తి కాగలరని సూచించారు.

## గోపన్నపాలెం రహదారి గుంతలు, మరమ్మత్తు పనులకు శంకుస్థాపన



దెందులూరురాయల్ జర్నలిజం నవంబర్ 02: ఇచ్చిన మాటకు కట్టుబడిన ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం కూటమి ప్రభుత్వమని ఎన్ని సమస్యలు వచ్చినా వైసీపీ ప్రభుత్వం ఆర్థికంగా రాష్ట్రాన్ని నష్టపరిచినప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని అమలుపరుస్తూనే మౌలిక వసతులు కల్పిస్తూ రహదారుల రోడ్ల నిర్మాణానికి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటున్నామని ఆంధ్ర ప్రదేశ్ గృహ నిర్మాణ శాఖ మరియు సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి. టిడిపి రాష్ట్ర ఫైర్ బ్రాండ్ దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. శనివారం దెందులూరు నియోజకవర్గం లోని దెందులూరు మండలం సోమవరపుపాడు జాతీయ రహదారి నుండి గోపన్నపాలెం గ్రామం వరకు 13 లక్షల రూపాయలతో రోడ్డు గుంతలను పూడ్చే నిర్మాణ మరమ్మత్తు పనులకు మంత్రి కొలుసు పార్థసారథి దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ పనులను జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి లతో కలిసి ప్రారంభించారు. అనంతరం దెందులూరు మండలం గోపన్న పాలెం పరిధిలో జిల్లా కలెక్టర్ వెట్రీ సెల్వి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు. గ్రామ మాజీ సర్పంచ్ మాగంటి నారాయణ ప్రసాద్ మిల్లు బాబు. అధ్యక్షతన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి సక్రమంగా అభివృద్ధి కార్యక్రమాలు చేయకపోవడం వలన అధ్వానంగా ఉన్న రోడ్లను చూసి వైసిపి పై విరక్తి చెంది ప్రజలు అభివృద్ధి చేయగలిగిన సీనియర్ నాయకుడు నేత చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ ల ఆధ్వర్యంలో టిడిపి కూటమికి పట్టం కట్టారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గంటా మురళి. బిజెపి జిల్లా అధ్యక్షుడు చౌటుపల్లి విక్రమ కిషోర్. మండల బిజెపి అధ్యక్షుడు మండూరి బుజ్జి గోపాల్. నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు మోత్కూరు నాని బాబు. పార్టీ నాయకులు తాతా సత్యనారాయణ. కార్యకర్తలు ఆధ్వర్యంలో బహిరంగ సభలో చింతమనేని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గోపన్నపాలెం గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చింతా సుబ్బారావు. గ్రామ బుత్ ఇంచార్జ్ మారగాని సత్యనారాయణ. ఏనుగు కేబుల్ శీను. కొలంటీ భవానీ ప్రసాద్. తెలుగు యువత నేత బొర్రా సాయి చందు. చమ్మలమూడి రాము. సింహాద్రి సతీష్. బజారు గణేష్. జనసేన నాయకులు గ్రామ మాజీ సర్పంచ్ కొండేటి హనుమంతు. టిడిపి నేతలు డాక్టర్ పసుమర్తి మధుబాబు. మాగంటి సురేంద్రనాథ్ చౌదరి. పూజారి శ్రీనివాసరావు. వెన్నమనేని రాజా. మండల తెలుగు యువత అధ్యక్షుడు ఏనుగు రామకృష్ణ. బీసీ సెల్ మండల అధ్యక్షుడు నున్న లక్ష్మణ్ బాబు. సానిగూడెం గ్రామ మాజీ సర్పంచ్ యలమర్తి శీను బాబు. టిడిపి నేతలు గారపాటి కొండయ్య చౌదరి ఇప్పిలి వెంకటేశ్వరరావు యలమర్తి హేమ శ్రీనివాస్. కసుకూర్తి రామకృష్ణ. పలువురు టిడిపి నేతలు జనసేన భాజాపా పాల్గొన్నారు

## రుషికొండ ప్యాలెస్.. గుండె చెదిరిపోయే నిజాలు బయటికొస్తున్నాయి: చంద్రబాబు

రాష్ట్ర ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అందులో భాగంగానే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్, పర్యావరణ శాఖ మంత్రి, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే రుషికొండకు వచ్చి ఇక్కడి భవనాలను పరిశీలించారు. ఇప్పుడు సీఎం చంద్రబాబు సైతం ఇక్కడి భవనాలను పరిశీలించారు. నిర్వహణ పరంగా చూస్తే ఖర్చుతో కూడుకున్న వ్యవహారం కావడంతో.. ఈ భవనాలను ఎం చేయాలి? ఏ విధంగా ఉపయోగించాలి? అనే విషయాలపై చంద్రబాబు అధికారులతో చర్చిస్తున్నారు. అధికారులు పూర్తి సమాచారాన్ని ముఖ్యమంత్రికి వివరిస్తున్నారు. ఏ మేరకు ఇక్కడ విద్యుత్ వినియోగం జరుగుతోందనే వివరాలను ఆ శాఖ అధికారులు సీఎంకు వివరించారు. ఈ భవనాలను భవిష్యత్తులో ఏ విధంగా వినియోగించాలనే అంశంపై ప్రజాభిప్రాయం తీసుకోవడంపై ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది.

## అవినీతిని అంతం చేయడంలో ఏసిబి వేగవంతం



భీమవరం,రాయల్ జర్నలిజం నవంబర్ 02: అవినీతిని అంతం చేయడంలో ఎసిబి వేగవంతంగా పని చేస్తుందని ఉమ్మడి గోదావరి జిల్లాల ఎసిబి సిఐ బాలకృష్ణ (ఏలూరు) అన్నారు. భీమవరం కేజీఆర్ఎల్ డిగ్రీ కళాశాలలో శ్రీవిజ్ఞానవేదిక, పోలీసు శాఖ ఆధ్వర్యంలో అవినీతి నిరోధక అవగాహన వారోత్సవాలను నిర్వహించారు. సిఐ బాలకృష్ణ మాట్లాడుతూ అవినీతి రహిత సమాజాన్ని నిర్మించుకుంటేనే దేశ ప్రగతి అని అన్నారు. అవినీతిని అరికట్టడం వల్ల సమ సమాజ స్థాపన జరుగుతుందని అన్నారు. వన్ టౌన్ పోలీసు స్టేషన్ సిఐ నాగరాజు మాట్లాడుతూ నీతి నిజాయితీతో ప్రతి వ్యక్తి ముందుకు సాగితే అవినీతిని కుంకటి వేళ్ళతో అంతం చేయవచ్చని అన్నారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ లంచ గొండితనం, భు ఖబ్జాలు పెచ్చు పెరిగిపోతున్నాయని, చట్టాలు ఎన్ని ఉన్నా అవినీతికి అంతం లేకుండా పోతుందని అన్నారు. అనంతరం అవినీతి వ్యతిరేక ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల కోశాధికారి గన్నాబత్తుల శ్రీనివాస్, వడుపు గోపి, పుప్పాల శేషు, తోట రామ్మూర్తి, శ్రీరామచంద్ర మూర్తి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఓటు గ్రాడ్యుయేట్ పూర్తి చేసిన ప్రతి ఒక్కరు నమోదు చేసుకోండి

### చిట్టి బొమ్మ కొండలరావు



జీలుగుమిల్లి ,రాయల్ జర్నలిజం నవంబర్ 02: గ్రాడ్యుయేషన్ పూర్తిచేసిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోగలత రని సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు శనివారం స్థానిక ప్రజా సంఘాల కార్యాలయంలో ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కల్పించిన హెూట హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని ముఖ్యంగా యువతి యువకులు వినియోగించుకోవాలని దేశాన్ని కాపాడాల్సిన బాధ్యత ఎక్కువగా యువతి యువకుల మీదే ఆధారపడి ఉందని ఆయన అన్నారు ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్జెట్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు మార్చిలో జరగనున్నాయని ఆ ఎన్నికల్లో 2021 వ సంవత్సరం అక్టోబర్ నాటికి డిగ్రీ పూర్తి చేసి ప్రొవిజనల్ లేదా ఒరిజినల్ డిగ్రీ సర్టిఫికెట్ పొందిన ప్రతి ఒక్కరూ నవబర్ 6వ తేదీ లోపు ఓట్లు నమోదు చేసుకోవాలని అందుకు డిగ్రీ ప్రొవిజనల్ లేదా ఓడి ఆధార్ కార్డ్ ఓటర్ ఐడి కార్డ్ పాస్పోర్ట్ సైజ్ ఫోటోతో ఫార్మాట్ 18 అప్లికేషన్ పూర్తి చేసి గెజిటెడ్ ఆఫీసర్ తో సంతకాలు చేసి జీలుగుమిల్లి తాసిల్దార్ కార్యాలయంలో అందజేయాలని ఆన్లైన్లో కూడా అప్లై చేసుకోవచ్చు అని ఎమ్మెల్సీ ఓట్లు కోసం సిఐటియు చిట్టి బొమ్మ కొండలరావు సిపిఎం మండల కార్యదర్శి తెల్లం దుర్గారావు నీ సంప్రదించాలని అన్నారు ఎమ్మెల్సీ ఎన్నికలకు గ్రాడ్యుయేట్స్ నమోదు చేసుకుని ఓట్లను స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో మేము అందజేయడం జరుగుతున్నానన్నారు దరఖాస్తు కోసం ఈ కింది ఫోన్ నెంబర్లను సంప్రదించగలరు63031 25722,9398017700 గల నెంబర్లు సంప్రదించగలరని ఆయన తెలిపారు

## ఏలూరు జిల్లాలో రహదారి గుంతలు పూడ్చే కార్యక్రమానికి శ్రీకారం

రాష్ట్రం తిరిగి అన్ని రంగాల్లో పురోగతి సాధించే దిశగా అడుగులు పడుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం సహాయం కూడా చాలా అందుతున్నది అని చెప్పారు. ప్రస్తుతం తలసరి ఆదాయం రూ.2.5 లక్షలు ఉందని దానిని ఏ విధంగా పెంచాలని ముఖ్యమంత్రి ఆలోచన అని మూడున్నర లక్షల నుండి నాలుగు లక్షల వరకు పెంచితే ఆ కుటుంబం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న ఐదు సంవత్సరాలలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించి యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఉందన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు పెన్షన్లను రు 3 వేల నుండి 4 వేల రూపాయలకు పెంచడమే కాకుండా మూడు నెలల బకాయిలను కూడా చెల్లించడం జరిగిందన్నారు. పోలవరం ప్రాజెక్ట్ పనులకు సంబంధించి 70 శాతం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు హయాంలో 2019 వరకు పూర్తి చేయగా గత ప్రభుత్వం మిగిలిన దాంట్లో కనీసం ఐదు శాతం కూడా చేయని దద్దమ్మ ప్రభుత్వమని గత ప్రభుత్వాన్ని మంత్రి విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ పూర్తిచేసి రైతులకు బంగారు భవిష్యత్తు కోసం ప్రభుత్వం ప్రణాళిక చేస్తుందన్నారు. అంతేకాకుండా చింతలపూడి ప్రాజెక్టుకు నాలుగువేల కోట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గతంలో ఖర్చు చేస్తే గత ప్రభుత్వం కనీసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయకుండా మూలాన పాడేసిందన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టాక రాష్ట్రంలో 5 అత్యంత ప్రాజెక్టులో ఒకటిగా చింతలపూడి ప్రాజెక్టును తీసుకురావడం గర్వించదగ్గ విషయం అన్నారు చింతలపూడి ప్రాజెక్టును కూడా పూర్తిచేసి ప్రజల సహకారాన్ని నిజం చేస్తామన్నారు. స్థానిక శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ తెలిపిన నిరుపయోగంగా అటవీ భూమిలో జీడి ఇతర పంటల సాగుకు ఏ విధంగా చేయాలనేది ఆలోచన చేసి ఈ అంశాన్ని ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. రానున్న ఐదేళ్లలో రాష్ట్రంలో అభివృద్ధిని కళ్ళకు కనిపించేల అభివృద్ధి చేసి చూపిస్తామని ఆయన స్పష్టం చేశారు. శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ దెందులూరు నియోజకవర్గానికి ఏలూరు-జంగారెడ్డిగూడెం రోడ్డు గుండెకాయ వంటిదని, అటువంటి రహదారిని పూర్తిస్థాయిలో అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. గోపన్నపాలెం వద్ద ఈ రహదారిని విస్తరించి, అభివృద్ధి పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. దెందులూరు-పంగిడిగూడెం, కొత్తూరు-పెరికేడు రోడ్లను డిసెంబర్ నాటికి పూర్తి చేస్తామన్నారు. గోపన్నపాలెం-రామసింగవరం అభివృద్ధికి త్వరలో టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో 20 కోట్ల రూపాయలతో సిసి రోడ్లు చేపడుతున్నామని చెప్పారు. అయితే ఈ రోడ్లకు సమాంతరంగా డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టేందుకు అవకాశం కల్పించాలని, ఈ విషయాన్నీ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రుల దృష్టికి తీసుకువెళ్లాలని మంత్రి కొలుసు పార్థసారథికి కోరారు. రామసింగవరం వద్ద ఫారెస్ట్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చెందిన భూమి 1500 ఎకరాలు నిరుపయోగంగా ఉందని, ఈ భూమిలో డ్వాక్రా మహిళలకు అర ఎకరం చొప్పున లీజు విధానంపై అందించి జీడీ మొక్కలు, ఇతర ఉద్యానవన పంటలు సాగుచేసేందుకు అనుమతించేందుకు చర్యలు తీసుకుని, దీనికి ఒక ప్రాజెక్టుగా చేపట్టాలని సూచించారు. గతంలో నిర్మించిన పశువుల షెడ్లు పనులకు సంబంధించి విజిలెన్సు తనిఖీ చేసి, వారికి సక్రమమైతే వాటికి బిల్లులు చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, రహదారులు,భవనాల శాఖ ఎస్ఈ జాన్ మోషే, మాజీ ఎమ్మెల్యే ఘంటా మురళి, తహసీల్దార్ సుమతి, ఎంపిడిఓ శ్రీదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్, స్థానిక నాయకులు మిల్లుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మెరుగైన జీవన విధానం కలగజేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నది

### రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి ,పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్



భీమవరం,రాయల్ జర్నలిజం, నవంబర్ 02: రోడ్ల అభివృద్ధి ద్వారా మెరుగైన జీవన విధానం కలగజేసే లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మరియు పశ్చిమగోదావరి జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. శనివారం స్థానిక చినఅమిరం కూడలిలో గుంతలు లేని రోడ్లు ఏర్పాటుకు కొబ్బరికాయ కొట్టి పనులను జిల్లా ఇంచార్జ్ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్లక్ష్యంతో రాష్ట్రంలో ఏ రోడ్డు చూసినా పెద్ద పెద్ద గోతులతో ప్రయాణానికి వీలులేని విధంగా తయారయ్యాఅన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే రోడ్లను అభివృద్ధి చేయడానికి లక్ష్యంగా నిర్ణయించుకోవడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా రోడ్లను గుంతలు లేకుండా రోడ్డుకు సమాంతరంగా మరమ్మత్తులు చేపట్టేందుకు ఈరోజు పనులను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజలు పడుతున్న ఇబ్బందులను చూసి రాష్ట్రంలోని రోడ్లు గుంతలను పూడ్చే మరమ్మత్తు పనులకు రూ.800 కోట్లు పైగా నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. రాబోయే రోజులలో జిల్లాకు సంబంధించి రాజకీయంగా అభివృద్ధి పరంగా కూటమి ప్రభుత్వంతో కలిసికట్టుగా జిల్లా అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని అన్నారు. జిల్లాలో రూ.1,699 లక్షల రూపాయల వ్యయంతో ఏడు నియోజకవర్గాల్లోని 74 రోడ్ల మరమ్మత్తులకు నేడు శ్రీకారం చుట్టడం జరిగిందని, రానున్న వారం రోజుల్లో రూ.3,125 లక్షల వ్యయంతో మరో 114 రోడ్లకు మరమ్మత్తులను సంక్రాంతి నాటికి పనులు పూర్తిచేసే లక్ష్యంతో చేపట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే ప్రధానంగా మెరుగైన రహదారి వ్యవస్థ ఉండాలన్నారు. రోడ్లు అస్తవ్యస్తంగా ఉండటం వలన ప్రజలు ఎంతో వ్యయ ప్రయాసలతో గమ్యస్థానాలకు చేరుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. వాహనాలు పాడైపోవడం, రోజూ ప్రయాణం చేసే వారికి రోడ్లు కారణంగా వెన్నుముక అనారోగ్య సమస్యలు తలెత్తడంతో ప్రజలు శారీరకంగా, ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు. కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమంతో ప్రజలకు మెరుగైన పాలనా అందించడమే లక్ష్యంగా పనిచేస్తుందని దీనికి ప్రజల మద్దతు అవసరం అన్నారు. ఇప్పటికే పించన్లను ఎక్కువ మొత్తంలో పెంచి అందిస్తున్నామని, మహిళలకు ఆసరాగా ఉచితంగా మూడు సిలిండర్లు అందించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో పూర్తిస్థాయి రహదారుల ఏర్పాటుతోపాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతుందని ఈ సందర్భంగా ఇన్చార్జి మినిస్టర్ గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, భీమవరం శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు, మాజీ రాజ్యసభ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి,, ఆర్డీవో ప్రవీణ్ కుమార్ రెడ్డి, జిల్లా రహదారులు భవనాల శాఖ అధికారి ఏ శ్రీనివాస్, డి ఈ ఈ పి.వి రామరాజు, ఏఈ రాజశేఖర్, తాహసిల్దార్ రావి రవికుమార్, స్థానిక నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# వల వేశారంటే.. రూ.లక్షలు, రూ.కోట్లు ఖతమే..! మీరు ఊహించనంత నెక్ట్స్ లెవెల్

అమరావతి : ఒకనాడు.. దారి కాచి దోపిడీ చేసేవాళ్లు. దండయాత్రలు చేసి కొల్లగొట్టేవాళ్లు. ఇళ్లల్లో పడి దోచుకెళ్లే వాళ్లు. తరువాత.. ట్రెండ్‌కు తగ్గట్టుగా డెబిట్‌కార్డులు, క్రెడిట్ కార్డులు, ఏటీఎంలు..లేటెస్ట్‌గా యూపీఐలతో మోసం చేయడం మొదలుపెట్టారు. ఇప్పుడైతే.. మరీ అడ్వాన్స్‌డ్‌గా ఉన్నారు. పీకమీద కత్తిపెట్టరు.ఆయుధాలతో బెదిరించరు. మీ ఇంటికి రారు.. నగానట్రా దోచుకెళ్లరు. జస్ట్..ముచ్చెమటలు పట్టించి కోట్లు కొట్టేస్తారు. ఎదుటి వాళ్లను ఉన్నచోటే ఉంచి.. వాళ్ల అకౌంట్లలోని డబ్బులు మొత్తం ఖాళీ చేస్తారు. దానికంటే ముందు డిజిటల్ అరెస్ట్ చేస్తారు.ఈమధ్య బాగా పాప్యులర్ అయిన క్రైమ్.. ఈ 'డిజిటల్ అరెస్ట్'. ఒక్కో డిజిటల్ అరెస్ట్‌ది ఒక్కో స్టోరీ. వింటే.. ఔరా అనాల్సిందే. అలా ఉంటాయవి. ఇంతకీ, ఎలా చేస్తారీ డిజిటల్ అరెస్ట్..?

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ భారీ దాడి.. భారీ మొత్తంలో కూలిన భవనాలు.. 45 మంది మృతి

న్యూఢిల్లీ : లెబనాన్ ఈశాన్య ప్రాంతంలో ఇజ్రాయెల్ బాంబు దాడిలో మరణించిన వారి సంఖ్య 45 కి పెరిగింది. గతంలో హిజ్బుల్లాకు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేసిన వైమానిక దాడుల నుండి తప్పించుకున్న గ్రామీణ గ్రామాలపై కూడా వైమానిక దాడులు నిర్వహించింది.ఈశాన్య ప్రాంతంలోని తొమ్మిది గ్రామాలపై శుక్రవారం జరిగిన వైమానిక దాడుల్లో 45 మంది మరణించారని బాల్‌బెక్ గవర్నర్ బచీర్ ఖోదర్ తెలిపారు. విడిగా బెకా లోయలోని ఓలక్ అనే చిన్న వ్యవసాయ గ్రామంలో మరో నలుగురు వ్యక్తులు మరణించినట్లు వార్తా సంస్థ నివేదించింది. ఆలివ్ తోటలు, ద్రాక్షతోటల గ్రామీణ ప్రాంతం రెండు లెబనీస్ పర్వత శ్రేణుల మధ్య ఉంది. ఇది ఇరాన్ మద్దతు ఉన్న హిజ్బుల్లా మిలిటెంట్లకు నిలయం.యుఎస్ ఎన్నికలకు కొన్ని రోజుల ముందు తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందాన్ని చేరుకోవడానికి బిడెన్ పరిపాలన దౌత్యపరమైన ప్రయత్నాలను పునరుద్ధరించిన నేపథ్యంలో కొత్త హింస జరిగింది. గాజాలో మిగిలిన హమాస్ యోధులపై ఇజ్రాయెల్ తన దాడిని తీవ్రతరం చేసింది. ఇది ఉత్తరాన ఉన్న ప్రాంతాలను నాశనం చేసింది. ఇప్పటికీ అక్కడ ఉన్న పౌరుల మానవతా పరిస్థితిని మరింత దిగజార్చుతుందని బెదిరించింది. ప్రారంభంలో హిజ్బుల్లాకు లోతైన మద్దతు ఉన్న దక్షిణాన ఉన్న చిన్న సరిహద్దు గ్రామాలను లక్ష్యంగా చేసుకుంది. ఇజ్రాయెల్ ఇటీవలి వారాల్లో లెబనాన్‌లో తన దాడులను బాల్‌బెక్ వంటి ప్రధాన పట్టణ కేంద్రాలకు విస్తరించింది. ఇరాన్-మద్దతుగల హిజ్బుల్లా లెబనాన్‌లో ప్రధాన రాజకీయ పార్టీగా.. సామాజిక సేవా ప్రదాతగా రెట్టింపు అయింది.అక్టోబర్ 7, 2023న ఇజ్రాయెల్‌పై హమాస్ నేతృత్వంలోని దాడి జరిగిన వెంటనే, హమాస్‌కు సంఘీభావంగా హిజ్బుల్లా, లెబనాన్ నుండి ఇజ్రాయెల్‌లోకి రాకెట్లు, డ్రోన్లు, క్షిపణులను కాల్చడం ప్రారంభించింది. తద్వారా గాజాలో యుద్ధాన్ని ప్రారంభించింది. 2006 తర్వాత మొదటిసారిగా దక్షిణ లెబనాన్‌పై ఇజ్రాయెల్ దళాలు భూదాడి చేయడంతో ఏడాది పొడవునా సరిహద్దు వివాదం అక్టోబర్ 1న ముగిసింది.ఇజ్రాయెల్ విమానం లెబనీస్ రాజధానిలో నాలుగు రోజులలో మొదటిసారిగా దక్షిణ శివారు ప్రాంతమైన దహియాను రాత్రిపూట శుక్రవారం ఉదయం



తాకింది. భయాందోళనలకు కారణమైంది. ఇజ్రాయెల్ సైన్యం, దహియాలో కనీసం తొమ్మిది స్థానాలను ఖాళీ చేయమని నివాసితులను హెచ్చరించింది. ఇది హిజ్బుల్లా ఆయుధాల తయారీ సైట్లు, కమాండ్ సెంటర్లను లక్ష్యంగా చేసుకున్నట్లు ఆయన చెప్పారు. దహియా నుండి ఎటువంటి ప్రాణనష్టం జరిగినట్లు తక్షణ నివేదికలు లేవు, ఇక్కడ నివాసితులు ఇజ్రాయెల్ బాంబు దాడికి భయపడి రాత్రిపూట సామూహికంగా పారిపోతారు.ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ధ్వంసం అయిన భవనాల శిథిలాలను వీధుల నుంచి తొలగించడానికి బుల్డోజర్లు దుమ్ము, పొగ మేఘాల గుండా నడిచాయి. గతంలో కుటుంబాలు, వ్యాపారాలకు నిలయం, మధ్యస్థ అపార్ట్‌మెంట్ బ్లాక్‌లు గాలికి తెరిచి ఉంచబడ్డాయి, గోడలు ఎగిరిపోయాయి.. ఫర్నిచర్ ఖననం చేయబడ్డాయి. ఈశాన్య నగరమైన బాల్‌బెక్‌లో.. చుట్టుపక్కల ఉన్న ఇజ్రాయెల్ వైమానిక దాడుల కారణంగా 60,000 మంది ప్రజలు తమ ఇళ్లను విడిచిపెట్టవలసి వచ్చిందని, ఈ ప్రాంతంలోని అనేక చిన్న గ్రామాలను ఖాళీ చేయించినట్లు లెబనీస్ ఎంపీ హుస్సేన్ హాజ్ హసన్ చెప్పారు. మొత్తంమీద, లెబనాన్‌పై ఇజ్రాయెల్ భూ దండయాత్ర, బాంబు దాడి కారణంగా అక్కడ 1.4 మిలియన్ల మంది ప్రజలు నిరాశ్రయులయ్యారని యూఎన్ ఏజెన్సీలు అంచనా వేస్తున్నాయి. లెబనాన్ సమీపంలోని ఇజ్రాయెల్ ఉత్తర కమ్యూనిటీల నివాసితులు, దాదాపు 60,000 మంది ప్రజలు కూడా ఒక సంవత్సరానికి పైగా వలస వెళ్లారు.

# 1,101 మంది మహిళలు.. ఒకే రంగు చీరతో కాళీ పూజలు



రాంచీ: దేశంలో దీపావళి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ నేపథ్యంలో జారండ్‌లోని రాంచీలో వినూత్న రీతిలో వేడుకలు నిర్వహించారు. హర్ము రోడ్డులోని కాళీ పూజ కమిటీ కాళీ పూజను ఘనంగా నిర్వహించింది.అయితే ఈ కార్యక్రమంలో కాళీ పూజలో ఒక ప్రత్యేకత చోటుచేసుకుంది. పసుపు రంగు చీరలు ధరించిన 1,101 మంది మహిళలు కాళీమాతకు పూజలు నిర్వహించి, హారతులిచ్చారు. ఈ సందర్భంగా కాళీపూజ కమిటీ సభ్యుడు విక్కీ మాట్లాడుతూ గత ఐదేళ్లగా, ఇక్కడ కాళీ పూజలు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడి మహిళలకు కాళీమాతపై అచంచలమైన నమ్మకం ఉందని, అమ్మవారికి పూజలు నిర్వహించి, సామూహికంగా హారతి ఇస్తారని అన్నారు.ప్రతి సంవత్సరం ఇదేవిధంగా అందరూ కలిసి హారతి నిర్వహిస్తామని కార్యక్రమంలో పాల్గొన్న సరితా దేవి తెలిపారు. ఈ కార్యక్రమం మనసుకు ప్రశాంతతను అందిస్తుందన్నారు. మహిళలు హారతి ఇచ్చినప్పుడు అద్భుతంగా కనిపిస్తుందని అన్నారు. కాళీపూజకు ముందే మా గెటప్‌ను సిద్ధం చేసుకుంటమన్నారు. తామంతా ఒక రంగులోని చీర ధరించడంతో పాటు మేకప్ కూడా ఒక విధంగా ఉండేలా చూసుకుంటామన్నారు. దైవం ముందు అందరూ సమానులే అనే సందేశాన్ని ఇచ్చేందుకే తాము ఒకే రంగు చీరలు ధరిస్తామన్నారు.

# మేరుగు నాగార్జున రూ. 90 లక్షలు తీసుకొని.. అత్యాచారం చేశాడు: మహిళ ఫిర్యాదు

అమరావతి: కాంట్రక్టు పనులు, ఉద్యోగం ఇప్పిస్తానని డబ్బులు తీసుకొని తనపై అత్యాచారం చేశాడని ఆరోపణలు చేస్తూ మాజీ మంత్రి, వైఎస్‌ఆర్‌సిపి నేత మేరుగు నాగార్జునపై ఓ మహిళ ఫిర్యాదు చేసిన సంఘటన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరు జిల్లా తాడేపల్లి పోలీస్ స్టేషన్‌లో జరిగింది.మహిళ తెలిపిన వివరాల ప్రకారం. గత ఐదు సంవత్సరాల నుంచి మాజీ మంత్రి మేరుగు నాగార్జునతో తనకు పరిచయం ఉందని తెలిపింది. తన శాఖ కాంట్రాక్టు పనులు ఇవ్వడంతో పాటు ఉద్యోగం ఇప్పిస్తానని తన వద్ద నుంచి 90 లక్షల రూపాయలు మంత్రి మేరుగు నాగార్జున తీసుకున్నాడని ఆరోపణలు చేసింది. పలుమార్లు కాంట్రాక్టు ఇవ్వకపోవడంతో గట్టిగా అడిగడంతో గెస్ట్ హౌజ్ రమ్మని మాజీ మంత్రి పిఎ మురళీమోహన్‌రెడ్డితో చెపించాడని తెలిపింది. తాడేపల్లి మండలం కుంచనపల్లిలో నాగార్జున అపార్ట్‌మెంట్‌కు మంత్రి పిఎతో కలిసి వెళ్లానని బాధితురాలు వివరించింది.గదిలోకి వెళ్లిన వెంటనే బయట నుంచి తాళాలు వేసి అనంతరం తనపై మెరుగు నాగార్జున లైంగిక దాడికి పాల్పడ్డాడని ఆరోపణలు చేసింది. పలుమార్లు తనపై అఘాయిత్యానికి మేరుగు పాల్పడ్డారని ఆరోపణలు చేసింది. తాను ఇచ్చిన డబ్బులు ఇవ్వాలని అడిగితే చంపేస్తానని బెదిరించారని, విశాఖపట్నానికి చెందిన గిరిజన టీచర్‌ను ఇలానే బెదిరిస్తే స్లోపాయిజన్ ఇచ్చి చంపేశానని, తనకు అదే గతి పడుతుందని పిఎ మురళీ బెదిరించారని మహిళ పేర్కొంది. రూ.90 లక్షలకు సంబంధించిన అప్పులు, ఇఎంఐల ఒత్తిడి తట్టుకోలేక ఇప్పుడు



పోలీసులు ఆశ్రయించానని వివరణ ఇచింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తనకు న్యాయం చేయాలని ఆమె డిమాండ్ చేసింది.సదరు మహిళతో తనకు ఎలాంటి సంబంధం లేదని మాజీ మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. తన ప్రమేయం ఉన్నట్లు తేలితే ఏ శిక్ష విధించిన సిద్ధంగా ఉన్నానని సవాల్ విసిరారు. మహిళ వద్ద రూ. 90 లక్షలు తీసుకోవడం, లైంగిక దాడికి పాల్పడడం అనేది పచ్చి అబద్ధమన్నారు. ఈ విషయంపై జిల్లా ఎస్‌పిని కలిసి పూర్తి స్థాయి విచారణ జరపాలని కోరుతానని మెరుగు చెప్పారు. అవసరమైతే కోర్టును ఆశ్రయించి కుట్రదారులను బయటపెడుతానని హెచ్చరించారు.

# ఇజ్రాయెల్‌కు బేషరతుగా మద్దతు నిలిపివేయండి.. ఒమన్

మస్కట్: మధ్యప్రాచ్యంలో ఇజ్రాయెల్ తన దాడులను ముగించేలా చూడాల్సిన "నైతిక బాధ్యత" పాశ్చాత్య దేశాలపై ఉందని ఒమన్ సుల్తానేట్ విదేశాంగ మంత్రి సయ్యద్ బదర్ హమద్ అల్ బుసైదీ తేల్చి చెప్పారు.ఇజ్రాయెల్ దాని దురాక్రమణను ఆపడానికి కొన్ని రకాల ఆంక్షలు విధించాలని కోరారు. అమెరికా, అనేక ఇతర దేశాలు దాడులను ఆపడానికి, కాల్పుల విరమణకు రాజకీయ చర్చల ప్రక్రియకు తిరిగి మొదలు పెట్టడానికి ఇజ్రాయెల్ నాయకత్వాన్ని ఒప్పించేందుకు ప్రయత్నించాయని, కానీ దురదృష్టవశాత్తూ అవి ఫలించలేదని తెలిపారు. ఇజ్రాయెల్‌కు బేషరతుగా మద్దతు ఇచ్చే ప్రచ్ఛన్న యుద్ధ అలవాటును విడనాడాలని, ఇజ్రాయెల్‌కు అత్యంత సన్నిహిత మిత్రులైన ఈ దేశాలు ఫ్రాన్స్, యునైటెడ్ కింగ్‌డమ్ ఆయుధాల అమ్మకాలను పరిమితం చేయాలని కోరారు.

# ఆ విభాగంలో డ్యూటీకి మాకు అవకాశం ఇవ్వండి...స్పెషల్ బ్రాంచ్ లో 'రీఎంట్రీ'..

అమరావతి : రీ – ఎంట్రీ.. ఇది ఆటలోని మాట కాదు పోలీస్ విభాగం లోని స్పెషల్ బ్రాంచ్ లో కొంత మంది ఉద్యోగుల విధుల పై తలెత్తిన వివాదం ఇది. ఈ విధంగా పలుకుబడి తో స్పెషల్ బ్రాంచ్ లోనే తిష్ట వేసి కూర్చున్న కొంత సిబ్బంది తీరుతో మిగతా పోలీస్ అధికారులు ఇబ్బంది పడుతున్న వ్యవహారంలోని అసంతృప్తి ఇది.ఈ విధంగా పోలీస్ వర్గాల్లో ఇప్పుడు స్పెషల్ బ్రాంచ్ లో రీ ఎంట్రీ హాట్ టాపిక్ అయ్యింది.




**ఆరోపణలు ఎదురుకున్న అక్కడే పోస్టింగ్ ..**

రాచకొండ పోలీస్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ బ్రాంచ్ లో పనిచేస్తున్న వారిలో కొంత మంది దాదాపు 6 సంవత్సరాల పై నుంచి వివిధ హెూదాల్లో తిష్ట వేసుకుని స్పెషల్ బ్రాంచ్ లోనే ఇంకా ఉన్నారు. ఇందులో కొంత మంది పై ఆరోపణలు వచ్చి ఉన్నతాధికారుల చర్యలకు గురై స్వల్పంగా కొన్ని రోజుల పాటు ఈ విభాగం నుంచి బయటకు వెళ్లిన తిరిగి ఈ బ్రాంచ్ లోకి రీ ఎంట్రీ ఇచ్చి విధులు నిర్వహిస్తున్నారని రాచకొండ పోలీస్ వర్గాల్లోనే విమర్శలు ఉన్నాయి. రీ ఎంట్రీ, సంవత్సరాల నుంచి ఈ విభాగం లోనే పనిచేస్తున్న వారు 40 నుంచి 60 శాతం వరకు ఉంటారని తోటి పోలీసులే ఆరోపిస్తున్నారు. హెడ్ కానిస్టేబుల్, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, సబ్ ఇన్స్పెక్టర్ లుగా పదోన్నతులు పొంది ఇక్కడే పోస్టింగులు నిర్వహిస్తున్న వైనం తోటి సిబ్బందినే పరేషాన్ చేస్తున్నాయి...

**మిస్సింగ్ ల్యాండ్ డాక్యుమెంట్స్ మీద ఫోకస్..**

స్పెషల్ బ్రాంచ్ లో పని చేసే ఆఫీసర్స్, సిబ్బంది పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పనిచేసే తీరు నుంచి స్థానికంగా ఉన్న పరిస్థితులు, ప్రజా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు, రాజకీయంగా చోటుచేసుకుంటున్న మార్పులు ఇంకా పోలీస్ విభాగానికి ఉపయోగపడే కీలక సమాచారాన్ని సేకరించి ఉన్నతాధికారులను అప్రమత్తం చేస్తుంటారు. అదే విధంగా పాస్ పోర్టు, మిస్సింగ్ డాకుమెంట్స్, జాబ్ వెరిఫికేషన్, పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికెట్ తదితర విషయాలకు సంబంధించిన ఎంక్వయిరీ చేసి నివేదికను పీఎస్ అధికారులకు ఇస్తారు. ఈ ఎస్బీ నివేదిక ఆధారంగా సర్టిఫికెట్ లను జారీ చేస్తారు. అయితే ఇలా ఎస్బీ లో దీర్ఘకాలంగా కొంత మంది తిష్ట వేయడం తో వారు ఈ ఎంక్వయిరీ లో అవకతవకలకు పాల్పడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా ల్యాండ్ మిస్సింగ్ డాకుమెంట్స్ లలో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఎక్కువ శ్రద్ధా చూపిస్తారానే విమర్శల తో పాటు వీటి నివేదికకు లక్షల్లో డబ్బులు చెల్లించేందుకు దరఖాస్తుదారులు సిద్ధంగా ఉండటం తో స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది ఇలాంటి విచారణ ల పై ఎక్కువ ఫోకస్ పెడతారని పోలీస్ వర్గాల్లోనే చర్చ ఉంది. దీనికి ఈ విభాగం లో సుదీర్ఘంగా కొంత మంది పనిచేస్తుండడమే ప్రధాన కారణం అంటున్నారు.ఈ కారణంగా పలు సందర్భాల్లో పోలీస్ ప్రతిష్ట దెబ్బతింటుందని పోలీస్ వర్గాలు అంటున్నాయి. దీంతో కొత్త వారికి పనిచేసేందుకు స్పెషల్ బ్రాంచ్ లో అవకాశం ఇవ్వాలనే వాయిస్ పోలీస్ వర్గాల్లో పెరుగుతుంది.

# హైవేపై ఘోర రోడ్డు ప్రమాదం.. 30 మందికి గాయాలు, నలుగురి పరిస్థితి విషమం



కోదాడ: రోడ్డు ప్రమాదంలో 30 మందికి గాయాలైన ఘటన సూర్యాపేట జిల్లా కోదాడ జాతీయ రహదారిపై కట్టకొమ్ము గూడెం వద్ద శనివారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హైదరాబాద్ నుంచి (రాజమండ్రి) గోకవరంకు ప్రయాణికులతో వెళ్తున్న మహి ట్రావెల్స్ బస్సు కోదాడ సమీపంలోకి రాగానే ప్రయాణికులు వాష్ రూంకి వెళ్తానంటే రోడ్డు పక్కనే నిలిపాడు. ఈ క్రమంలోనే వెనుక నుంచి అతివేగంగా వచ్చిన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు, ట్రావెల్స్ బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో రెండు బస్సుల్లోని ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి. అనంతరం గాయాలైన 25 మందిని చికిత్స నిమిత్తం కోదాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మరో ఆరుగురిని కోదాడలోని పలు ప్రైవేటు ఆసుపత్రులకు తీసుకువెళ్లారు. వారిలో నలుగురు పరిస్థితి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం విజయవాడకు తరలించారు. ఆగి ఉన్న బస్సు ఒక్కసారిగా రోడ్డు మీదికి రావడంతోనే ప్రమాదం జరిగినట్లుగా తెలుస్తోంది. గాయపడిన వారిలో వెంకటేశ్వరరావు, కే.మణి, దానియేలు, పరిస్థితి విషమంగా ఉండటంతో హైదరాబాదులోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. నవ్య, ఆదిత్య, తేజ, డేవిడ్ కోదాడలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి పరిస్థితి కూడా విషమంగా ఉందని వైద్యులు తెలిపారు.

# చేపలు తినడం ఇష్టమా? పొరపాటున ఈ 6 చేపలను తినకండి, అవి హానికరం


అమరావతి : సముద్రంలో చాలా అందమైన చేపలు ఉన్నాయి. ఒక్కో చేపకు ఒక్కో లక్షణం ఉంటుంది. అనేక చేపలు కూడా మానవ ఆహారంలో చేర్చబడ్డాయి. చేపలు రుచికే కాదు ఆరోగ్యానికి కూడా చాలా మేలు చేస్తాయి.చేపలను వాటి మూలం, కొవ్వులు మరియు ఫైబర్ పరిమాణం ఆధారంగా వివిధ వర్గాలుగా వర్గీకరించవచ్చు. రోహు, కట్లా మరియు పుంటియస్ మంచినీటి చేపలు అయితే పాంఫ్రెట్ (పాప్లెట్), బొంబాయి డక్, భేటకి మరియు హిల్సా ఉప్పునీటి చేపలు. క్యాట్ ఫిష్, టాకి మరియు రొయ్యలు వంటి చేపలలో కొవ్వులు తక్కువగా ఉంటాయి, అయితే పంగా, చితాల్, భట్కీ మరియు హిల్సాలలో కొవ్వులు ఎక్కువగా ఉంటాయి. చేపల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నప్పటికీ, కొన్ని చేపలు ఆహారంలో ఉండకూడదు.

1) క్యాట్ ఫిష్: ఈ చేపలకు సాధారణంగా హార్మోన్లు ఇంజెక్ట్ చేయబడతాయి. కాబట్టి అది తినడానికి అనర్హమైనది. మార్కెట్ నుండి పెద్ద సైజు క్యాట్ ఫిష్ కొనుగోలు చేయవద్దని సూచించారు. బదులుగా చిన్న చేపలను ఎంచుకోవాలి. ఎందుకంటే, అవి తులనాత్మకంగా మరింత సురక్షితమైనవి.

2) మాకేరెల్: ఈ చేపలో విటమిన్ 'ఎ' మరియు 'డి' పుష్కలంగా ఉన్నాయి. అయితే, ఈ చేపలలో పాదరసం కూడా ఉంటుంది. ఈ పాదరసం మన శరీరంలో పేరుకుపోతుంది. పాదరసం క్రమం తప్పకుండా కడుపులోకి ప్రవేశిస్తే, అది తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది.

3) తిలాపియా: ఈ చేపకు గిరాకీ ఎక్కువ. అందువల్ల, ఇది ఆక్వాకల్చర్ కోసం విస్తృతంగా ఉపయోగించబడుతుంది. చాలా చోట్ల చేపలకు వాణిజ్య ఫీడ్ లేదా వృధా చేసిన చికెన్‌తో ఆహారం ఇస్తారు. టిలాపియాను ఎక్కువగా తీసుకోవడం వల్ల గుండెపోటు, స్ట్రోక్ మరియు ఉబ్బసం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. టిలాపియాలో ప్రొటీన్లు తక్కువగా ఉంటాయి మరియు డైబ్యూటిల్టిన్ అనే రసాయనం ఎక్కువగా ఉంటుంది. ఇది కొందరిలో ఆస్తమా మరియు అలర్జీలను కలిగిస్తుంది.

4) ట్యూనా: ఈ చేపలో విటమిన్లు B-3, B-12, B-6, B-1, B-2 మరియు D పుష్కలంగా ఉన్నాయి. మాకేరెల్ వలె



ట్యూనాలో కూడా పాదరసం ఉంటుంది. అదనంగా, హార్మోన్లు మరియు యాంటీబయాటిక్స్ కొన్నిసార్లు ఈ చేపలపై ఉపయోగిస్తారు. ఈ పదార్థాలు మీ ఆరోగ్యానికి హానికరం.

5) సార్డినెస్: ట్యూనా మరియు మాకేరెల్ లాగా, సార్డినెస్ కూడా పాదరసం కలిగి ఉంటుంది. పరిమాణాత్మకంగా, ఈ చేప ఆరోగ్యానికి కూడా ప్రమాదకరం.

6) బసా: చేపల కూర లేదా చేపల వేళ్లు వంటి వంటలలో తరచుగా భేత్కికి ప్రత్యామ్నాయంగా బసా చేపను ఉపయోగి స్తారు. ఈ చేపలో హానికరమైన కొవ్వు ఆమ్లాలు ఉంటాయి. ఈ ఆమ్లాలు కొలెస్ట్రాల్ స్థాయిలను పెంచుతాయి. శ్వాసకోశ సమస్యలు లేదా ఆర్థరైటిస్ ఉన్నవారు ఈ చేపను తినకూడదు.

అనేక దేశాలలో పచ్చి చేపలను ఉపయోగిస్తారు. కానీ, మన దేశ వాతావరణాన్ని దృష్టిలో ఉంచుకుని పచ్చి చేపలు తినడం సరికాదు. ఇది కడుపు సమస్యలను కలిగిస్తుంది. కొన్ని పచ్చి చేపలలో హానికరమైన బ్యాక్టీరియా ఉండవచ్చు. చేపల్లో ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కాబట్టి అవి ఆరోగ్యానికి మేలు చేస్తాయి. కానీ, సహనం కీలకం. ఎందుకంటే, కొన్ని రకాల ఆహారాన్ని ఎక్కువగా తీసుకోవడం వల్ల పొట్ట సమస్యలు వస్తాయి.

# నవంబర్ 6 నుంచి తెలంగాణలో ఒక్కపూట బడులు.. కారణం ఏంటంటే..?

హైదరాబాద్ : సాధారణంగా వేసవి ప్రారంభంలో ఒక్కపూట స్కూళ్లను నిర్వహిస్తారో విషయం తెలిసిందే. అయితే తెలంగాణలో నవంబర్ 6వ తేదీ నుంచి స్కూళ్లు ఒక్కపూటే పనిచేయనున్నాయి. నవంబర్‌లో ఒక్కపూట ఏంటని ఆలోచిస్తున్నారు కదూ! అయితే తెలంగాణలో చేపట్టనున్న కులగుణన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నెల 6వ తేదీ నుంచి తెలంగాణలో కులగణన ప్రారంభంకానుంది. ఇందుకుగాను ప్రభుత్వం.. 36 వేల 559 మంది సెకండరీ గ్రేడ్ టీచర్లను, 3 వేల 414 ప్రైమరీ స్కూల్ హెడ్మాస్టర్లు మరో 8 వేల మంది ఇతర సిబ్బందిని ఉపయోగించుకోనున్నారు. ఈ నేపథ్యంలోనే సర్వే పూర్తయ్యే వరకు ప్రైమరీ స్కూళ్లు ఒక్కపూటనే నిర్వహించనున్నారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంటవరకు ఉపాధ్యాయులు స్కూళ్లలో పనిచేయాలి. తర్వాత కులగణనకు ఇంటింటికి వెళ్లాల్సి ఉంటుంది. అయితే ఇందులో కేవలం ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే ఉన్నాయా.? ప్రైవేట్ పాఠశాలలకు కూడా వర్తిస్తుందా అన్నది తెలియాల్సి ఉంది. ఇక కులగణ విషయానికొస్తే ప్రతి 150 ఇళ్లకు ఒక పర్యవేక్షణ అధికారితో పాటు కులగణన అధికారులను ప్రభుత్వం నియమించింది. ఇందులో భాగంగా కుటుంబ సభ్యుల నుంచి 50 ప్రశ్నల ద్వారా డేటా సేకరించనున్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా సర్వే కిట్లను రూపొందించారు. కులగణన సకలజనుల సర్వేలాగా ఉండదని అధికారులు తెలిపారు. అయితే కులగణనపై బీఆర్ఎస్ విమర్శలు చేస్తోంది. దీనికి ఎలాంటి చట్టబద్ధత లేదని అంటున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ఆలోచన కాంగ్రెస్ సర్కార్‌కు లేదు కాబట్టి ఇలా ప్రజాభిప్రాయణ సేకరణ చేస్తున్నారని విమర్శిస్తున్నారు. ఇక కుల సంఘాలు కూడా కులగణన, బీసీ కమిషన్‌పై పెదవి విరుస్తున్నాయి. లెక్కలు పక్కాగా రాకపోతే ఊరుకునేదని హెచ్చరిస్తున్నారు.

# విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల




అమరావతి : విజయనగరం స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నికకు శనివారం షెడ్యూల్ విడుదలైంది. తక్షణమే ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని అధికారులు ప్రకటించారు. ఈ ఎన్నికల కోడ్ అమలు కారణంగానే ఏపీ సీఎం చంద్రబాబు పర్యటన రద్దయింది. నవంబర్ 28న విజయనగరం జిల్లా స్థానిక సంస్థల కోటా ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించనున్నారు. ఈ నెల 4 నుంచి 11 వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. ఈ నెల 12న నామినేషన్లను పరిశీలిస్తారు. ఈ నెల 14న నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ. రఘురాజుపై అనర్హత వేటుతో ఈ ఎమ్మెల్సీ స్థానం ఖాళీ అయింది. దీంతో ఎన్నిక అనివార్యమైంది.

# ఎన్వీ రమణకు కీలక పదవి.. చంద్రబాబు మార్క్ రాజకీయం..!



అమరావతి : ప్రభుత్వంలో ఉన్నప్పుడు ఇచ్చే నామినేటెడ్ పదవుల విషయంలో ఒకటికి రెండు సార్లు ఆలోచించుకోవాలి. ఆ పదవి ఎవరికిస్తే మనకు పాజిటివ్ వేవ్ పెరుగుతుందో వారికే ఇవ్వాలి అనేది రాజకీయం. ఇప్పుడు అదే రాజకీయాన్ని చంద్రబాబు అమలు చేస్తున్నారు. ఇందుకోసం సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, జస్టిస్ ఎన్వీ రమణకు కీలక పదవి ఇవ్వబోతున్నారంట. ఎన్వీ రమణకు వ్యక్తిగతంగా చాలా ఇమేజ్ ఉంది. ఆయన ప్రధాన న్యాయమూర్తి పదవిలో ఉన్నప్పుడు కూడా తెలుగు రాష్ట్రాల్లో తిరిగి అనేక విషయాలను పంచుకున్నారు. తెలుగు వ్యక్తి కావడంతో ఆయనకు సాధారణంగానే ఏపీ రాజకీయాలపై ఇంట్రెస్ట్ ఏర్పడింది. పైగా ఆయన మొదటి నుంచి చంద్రబాబుకు సన్నిహితంగానే ఉంటున్నారు. అందుకే చంద్రబాబు కూడా ఆయనకు కీలక పదవి ఇచ్చి తన ఇమేజ్ ను కూడా పెంచుకోవాలని భావిస్తున్నట్టు తెలుస్తోంది. మొన్నటి దాకా టీటీడీ చైర్మన్ పదవి ఇస్తారని ప్రచారం సాగినా.. బీఆర్ నాయుడుకు ఇచ్చారు. కానీ ఏపీలో పునరుత్పాతక రంగాన్ని డెవలప్ చేయాలంటే విద్యుత్ రంగం కీలకం కాబట్టి.. ఏపీ ఈఆర్సీ చైర్మన్ పదవిని ఎన్వీరమణకు ఇవ్వాలని చంద్రబాబు ప్లాన్ చేస్తున్నారు. రెండు రోజుల క్రితమే ఆ పదవి ఖాళీ అయింది. మంచి విజన్ ఉన్న ఎన్వీ రమణకు ఈ పదవి ఇస్తే సమర్థవంతంగా నిర్వహిస్తారని బాబు భావిస్తున్నారంట. పైగా అది కేబినెట్ హోదా ఉన్న పదవి కాబట్టి జస్టిస్ ఎన్వీ రమణకు కూడా గౌరవం ఇచ్చినట్టు ఉంటుందని ఆలోచిస్తున్నారంట.

# దీపావళికి పేలిన బుల్లెట్ బాంబులు.. రికార్డు స్థాయిలో లక్షమంది లక్షణంగా కొనేశారు!



అమరావతి : రాయల్ ఎన్‌ఫీల్డ్ బైక్స్ మార్కెట్‌లో దుమ్మురేపుతున్నాయి. ఆ కంపెనీ అక్టోబర్ 2024 లో ఏకంగా 1 లక్ష బైక్‌లను భారతీయ మార్కెట్‌లో విక్రయించి భారీ రికార్డును నెలకొల్పింది. సాధారణం కంటే భారీ మొత్తంలో అమ్మకాలు జరగడంతో కంపెనీ పెద్ద మొత్తంలో లాభాలను ఆర్జించింది. గత నెలలో ఏకంగా 1,10,574 బైకులను విక్రయించగా, వీటిలో 1,01,886 బైక్‌లను స్థానికంగా విక్రయించింది. మిగతా 8,688 బైక్‌లను విదేశాలకు ఎగుమతి చేసింది. 2023 అక్టోబర్‌లో విక్రయించిన 84,435 బైకులతో పోలిస్తే సేల్స్ 31 శాతం పెరిగాయి. ఆగస్టులో కంపెనీ పనితీరుపై రాయల్ ఎన్‌ఫీల్డ్ సీఈఓ గోవిందరాజన్ హర్షం వ్యక్తం చేశారు. రాయల్ ఎన్‌ఫీల్డ్ అక్టోబర్ ప్రత్యేకమని ఒకే నెలలో 1,00,000 అమ్మకాలతో రికార్డు సృష్టించడం భవిష్యత్తులో కంపెనీకి కలిసి వస్తుందని అన్నారు. అత్యంత ముఖ్యమైన పండుగ సీజన్ సేల్‌లో ఇదివరకే కంపెనీ పేరిట ఉన్న అమ్మకాల రికార్డులన్నింటినీ అధిగమించిందని ఆయన పేర్కొన్నారు. అదే సమయంలో విదేశాలకు ఎగుమతులు పెరగడం, ముఖ్యంగా సార్క్ దేశాలకు ఎన్‌ఫీల్డ్ ఉత్పత్తులను పంపిస్తుంది. ఈ విస్తరణలో భాగంగా గత నెలలో రాయల్ ఎన్‌ఫీల్డ్ ప్రొడక్ట్స్‌ని బంగ్లాదేశ్ మార్కెట్‌లో విడుదల చేసింది. గుమ్మిళ్లలో ప్రముఖ షోరూమ్ అలాగే ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ 2 కేటగిరీ ఫ్యాక్టరీ నుంచి సంవత్సరానికి 30,000 బైక్లను ఉత్పత్తి చేయగలదు. అయితే దీని నిర్వహణ మొత్తం ఐఎఫ్ఏడీ మోటార్స్ ద్వారా జరగనుంది. ఇందులో భాగంగా హంటర్ 350, మీటియోర్ 350, క్లాసిక్ 350, బుల్లెట్ 350 బైక్‌లను బంగ్లాదేశ్‌లో లాంచ్ చేయనున్నారు. బంగ్లాదేశ్‌లో తమ ప్రవేశంపై గోవిందరాజన్ మాట్లాడుతూ గత నెలలో మేము బంగ్లాదేశ్ మార్కెట్‌లో అరంగేట్రం చేశాము. అక్కడి రైడింగ్ కమ్యూనిటీ నుంచి మంచి స్వాగతం లభించడం ఆనందంగా ఉందన్నారు. ఇక్కడ మా కొత్త, ఇప్పటికే ఉన్న అన్ని బైకులు అమ్మకాలు జరుగతాయని స్పష్టం చేశారు. ఈ జోరును ఇలానే కొనసాగించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ఇక ఇటీవలె రాయల్ ఎన్‌ఫీల్డ్ బియర్ 650 బైక్‌ని ఆవిష్కరించింది. ఇంటర్ సెప్టర్ 650, కాంటినెంటల్ జీటీ 650, సూపర్ మీటియోర్ 650, షాట్ గన్ 650 తర్వాత 650సీసీ సెగ్మెంట్ లో ఇది 5వ మోడల్‌గా వస్తోంది. దీనిని ప్రత్యేకంగా డిజైన్ చేశారు. ఇది ఇంటర్ సెప్టర్ 650తో ఛాసిస్, ఇంజిన్‌ని పంచుకుంటుంది. అయితే ప్రత్యేకత కోసం సస్పెన్షన్, వీల్స్‌ని అప్‌గ్రేడ్ చేసింది. ఈ బియర్ 650 ధర వివరాలను నవంబర్ 5న ఇటలీలోని ఈఐసీఎంఏలో విడుదల చేయనున్నారు. దీనిని ప్రపంచవ్యాప్తంగా మార్కెటింగ్ చేసే అవకాశం ఉంది. ఇందుకోసం ఎన్‌ఫీల్డ్‌కి మంచి మార్కెట్ ఉన్న దేశాలపై ప్రత్యేక ఫోకస్‌ని పెట్టనుంది. ప్రపంచ మోటార్ సైకిల్ మార్కెట్‌లో తమ స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు కొత్త ఉత్పత్తులను భారీ ఫీచర్లు, అప్‌గ్రేడ్స్‌తో తీసుకురానుంది. ఇటీవలి విదేశాల్లో సేల్స్ పెరగడం కూడా ఓ విధంగా ఆ సంస్థకు కలిసి రానుంది. ఇది దేశీయంగా, అంతర్జాతీయంగా ఎన్‌ఫీల్డ్ బైక్స్‌కి పెరుగుతున్న ఉనికిని స్పష్టం చేస్తున్నాయి. ఇక దేశంలోనూ ఒక్క నెలలోనే లక్షకు పైగా బైకులను విక్రయించడం కంపెనీ వృద్ధికి నిదర్శనం. డ్రైవ్‌స్పార్క్ ఒపీనియన్: ఈ వృద్ధి కచ్చితంగా రాయల్ ఎన్‌ఫీల్డ్‌కి భారీ విజయమనే చెప్పాలి. మార్కెట్‌లో BSA, జావా, ట్రయంఫ్ మోటార్‌సైకిల్స్ అమ్మకాలు ఈ సంస్థ దరిదాపుల్లోనూ లేవు. గత కొన్ని నెలల క్రితం వరకు సేల్స్ ఆశించినంతగా లేవు. అయితే అక్టోబర్‌లో మాత్రం కంపెనీ కుమ్మేసింది. ఇదే జోరు కొనసాగితే మళ్లీ డుగ్ డుగ్ బండ్లు దంచికొట్టే అవకాశం ఉంది.

# 2050 నాటికి ఈ దేశాల్లో హిందువులు కనుమరుగవుతారు : ముస్లిం జనాభా పెరుగుతుంది



న్యూఢిల్లీ: భారతదేశం అన్ని మతాల ప్రజలు కలిసి జీవించే హిందూ మెజారిటీ దేశంగా ప్రపంచవ్యాప్తంగా పేరు గాంచింది. భారతదేశంతో పాటు, పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌తో సహా అనేక దేశాలలో హిందువులు నివసిస్తున్నారు. కానీ ఒక నివేదిక ప్రకారం, 2050 నాటికి, భారతదేశం మినహా అన్ని దేశాలలో హిందూ జనాభా కనుమరుగవుతుంది. ప్యూ రీసెర్చ్ యొక్క కొత్త అధ్యయనం ప్రకారం, 2050 నాటికి హిందూ మతం ప్రపంచంలో మూడవ అతిపెద్ద మతంగా అవతరించనుందని, అదే సమయంలో భారతదేశం అత్యధిక ముస్లిం జనాభా కలిగిన దేశంగా ఇండోనేషియాను అధిగమిస్తుందని పేర్కొంది.

**భారతదేశంలో అత్యధిక సంఖ్యలో ముస్లింలు ఉన్నారు**

ప్యూ రీసెర్చ్ సెంటర్ యొక్క “ది ఫ్యూచర్ ఆఫ్ వరల్డ్ రీజియన్స్” అధ్యయనం 2050 నాటికి ప్రపంచవ్యాప్తంగా హిందూ జనాభా కేవలం 1 బిలియన్ నుండి 1.4 బిలియన్లకు దాదాపు 34% పెరుగుతుందని అంచనా వేసింది. ప్రపంచ జనాభాలో హిందువులు 14.9% ఉండగా, క్రైస్తవులు (31.4%), ముస్లింలు (29.7%) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నారు. అదే సమయంలో, భారతదేశంలో ఇతర దేశాల కంటే ఎక్కువ మంది ముస్లింలు ఉన్నారు. అధ్యయనం ప్రకారం, 2050 నాటికి భారతదేశంలో ముస్లింల సంఖ్య 310 మిలియన్లను దాటుతుంది. భారతదేశ జనాభాలో హిందువులు మెజారిటీ (77%) మరియు ముస్లింలు అతిపెద్ద మైనారిటీ (18%).

**ఈ మూడు ముస్లిం దేశాలలో హిందూ జనాభా తగ్గుతుంది**

అయితే, భారతదేశంలో మైనారిటీ ముస్లింల సంఖ్య పెరిగితే, కొన్ని ముస్లిం మెజారిటీ దేశాలలో హిందువుల సంఖ్య తగ్గుతుంది. తక్కువ సంతానోత్పత్తి రేటు, మార్పిడి మరియు వలస వంటి కారణాల వల్ల 2050లో చాలా దేశాల్లో హిందూ జనాభా తగ్గుతుంది. హిందూ జనాభా తగ్గుతున్న మొదటి దేశం పాకిస్థాన్. 2010లో హిందువులు జనాభాలో 1.6 శాతం ఉండగా, 2050 నాటికి ఇది 1.3 శాతానికి తగ్గుతుందని ప్యూ రీసెర్చ్ తెలిపింది. బంగ్లాదేశ్‌లో హిందువుల జనాభా 2010లో 8.5 శాతంగా ఉంది, ఇది 2050లో 7.2 శాతంగా అంచనా వేయబడింది. మరోవైపు, ఆఫ్ఘనిస్తాన్‌లో హిందువుల జనాభా 2050లో 0.4 నుంచి 0.3 శాతంగా ఉంటుందని అంచనా.

# కానిస్టేబుల్ అభ్యర్థులకు గుడ్ న్యూస్.. పోస్టుల భర్తీకి గ్రీన్ సిగ్నల్





అమరావతి : ఏపీ కానిస్టేబుల్ అభ్యర్థులకు ఎట్టకేలకు తీపి కబురు అందింది. పెండింగ్ లో ఉన్న కానిస్టేబుల్ పోస్టుల భర్తీ ప్రక్రియ ప్రారంభించేందుకు రాష్ట్ర పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు చర్యలు చేపట్టబోతున్నట్లు ఇన్చార్జి చైర్మన్ ఆకే రవికృష్ణ అధికారిక ప్రకటన చేశారు. ఈ 2024 డిసెంబరు చివరి వారంలో ఫిజికల్ టెస్ట్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ మేరకు వైసీపీ ప్రభుత్వం 6,100 కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి 2022లో నోటిఫికేషన్ జారీ చేసింది. అభ్యర్థులకు 2024 జనవరిలో ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించారు. దీనికి 4,59,182 మంది హాజరయ్యారు. 95,208 మంది అభ్యర్థులు ఈ పరీక్షలో అర్హత సాధించగా 91,507 మంది అభ్యర్థులు మాత్రమే ఫిజికల్ టెస్ట్కు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకున్నారు. అయితే ప్రిలిమినరీ పరీక్ష అనంతరం కానిస్టేబుల్ భర్తీ ప్రక్రియ పలు కారణాల వల్ల నిలిచిపోగా.. కూటమి ప్రభుత్వం భర్తీ ప్రక్రియను తాజాగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టింది. ఈ క్రమంలోనే ఫిజికల్ టెస్ట్కు దరఖాస్తు చేసుకోని అభ్యర్థులకు మరోసారి అవకాశం ఇస్తున్నట్లు పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు ఛైర్మన్ చెప్పారు. నవంబర్ 11న సాయంత్రం 3గంటల నుంచి 21వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు slrb.ap.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.

# ఏపీ యువతకు గుడ్ న్యూస్.. నెలకు రూ.15 నుంచి 40వేలు జీతంతో పాటు!




అమరావతి : ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. యువతకు ఉద్యోగాలు కల్పించేందుకు ఓ కీలక నిర్ణయం తీసుకుంది. ఒకేషనల్ ఉద్యోగాల రంగంలో భారీ ఉపాధి అవకాశాలు ఉండడంతో ఏపీఎస్ఎస్డీసీ (నైపుణ్యాభివృద్ధి సంస్థ) దీనిపై ఫోకస్ పెట్టింది. రాష్ట్రంలో డిగ్రీలోపు చదువుకున్న నిరుద్యోగ యువతకు 1.10 కోట్ల మంది ఉండటంతో.. వారికి ఒకేషనల్ రంగంలో ఉపాధి కల్పించే పనిలో ఏపీ ప్రభుత్వం పడింది. ఈ మేరకు వారికి నైపుణ్య శిక్షణ చేపట్టింది. వీరికి ప్రారంభ వేతనం చాలా తక్కువగా ఉండటంతో.. ఈ అవకాశాలను పట్టించుకోవడం లేదు. దీంతో నిపుణుల కొరత ఏర్పడింది. రాష్ట్రంలో వేలసంఖ్యలో కార్పెంటర్, ఎలక్ట్రీషియన్, ప్లంబర్, ఏసీ రిపేరర్ వంటి ఉద్యోగాలు చాలానే ఉన్నట్లు సమాచారం. లింక్డ్ఇన్, నౌకరీ లాంటి జాబ్ పోర్టల్స్ నివేదికల ప్రకారం దీనిని అధికారులు గుర్తించారు. అయితే క్లరికల్ ఉద్యోగాలతో పోలిస్తే.. ప్రారంభంలో ఇచ్చే వేతనాలు కొంత తక్కువగా ఉన్నా సీనియారిటీ వచ్చే కొద్దీ మంచి వేతనాలు అందిస్తున్నారు. ఈ ఉద్యోగాల్లో ప్రారంభంలో టెక్నీషియన్కు రూ.15-18వేల జీతం వస్తోంది. వీరు రెండేళ్ల తర్వాత సూపర్వైజర్ అయితే రూ.30-40వేలు వస్తున్నాయి. అంతేకాదు వీరు భవిష్యత్తులో సొంత కంపెనీలను ఏర్పాటు చేసుకునే అవకాశాలు కూడా చాలానే ఉన్నాయి. ఇలాంటి ఆలోచన నుంచి వచ్చిందే అర్బన్ కంపెనీ. విదేశాల్లో ఈ కంపెనీలకు ఇప్పుడు డిమాండ్ ఉంది. అలాగే డీటీపీ, ప్రకటనలు, డిజిటల్ వ్యాపారంలో అవకాశాలకు శిక్షణ కూడా ఇస్తున్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం రెండు సంస్థలు ఈ ఒకేషనల్ ఉద్యోగాల కోసం ట్రైనింగ్ ఇస్తున్నాయి. రివల్యూష్యనరీ సంస్థ శిక్షణ ఇచ్చి, ఉద్యోగాలు కూడా కల్పిస్తుంది. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థతో కలిసి రివల్యూష్యనరీ సంస్థ విజయవాడలో ఎలక్ట్రీషియన్ శిక్షణ ఇస్తుంది. ఇదే సంస్థ ఆధ్వర్యంలో నెల్లూరు జిల్లా కందుకూరు లోనూ రెండు వారాల్లో శిక్షణ ప్రారంభించనున్నారు. ఈ ఒకేషనల్ ఉద్యోగాల శిక్షణ 2-3 వారాలు ఉంటుంది.. శిక్షణ తీసుకునేవారికి లేటెస్ట్ టూల్కిట్పై శిక్షణ ఇచ్చి, కిట్ను అందిస్తున్నారు. శిక్షణ సమయంలో ఉచిత వసతి, భోజన సౌకర్యం ఉంటుంది. ఈ సంస్థ ఏడాదికి ఈ రంగంలో 7వేల ఉద్యోగాలు కల్పిస్తుంది. త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా 10 ప్రాంతాల్లో శిక్షణ ప్రారంభించాలని భావిస్తున్నారు. మరోవైపు శ్రీసైనేజెస్ సంస్థ నాన్ గ్రాడ్యుయేట్లకు స్థానికంగా అవకాశాలు కల్పించేందుకు శిక్షణ ఇస్తోంది. డీటీపీ, సైనేజ్ ఫ్యాబ్రికేషన్లో వంటి ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నారు.

# అఘోరి మాత ఆత్మార్పణ కథ సుఖాంతం..అర్ధరాత్రి సరిహద్దులు దాటి..



హైదరాబాద్ : రాష్ట్రంలో సంచలనాన్ని రేకెత్తిస్తున్న అఘోరీ మాత ఆత్మార్పణ కథ సుఖాంతం తో పోలీసులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. మంచిర్యాల జిల్లా నెన్నెల మండలం కుసనపల్లి గ్రామంలో గత మూడు రోజులుగా గృహ నిర్బంధంలో ఉన్న అఘోరిమాతను పోలీసులు బుధవారం తెల్లవారుజామున క్షేమంగా తెలంగాణ సరిహద్దులు దాటించి మహారాష్ట్రకు తరలించారు. అఘోరి మాత సరిహద్దులు దాటించన పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. కొండగట్టు, వేములవాడ దేవాలయాలను దర్శించుకొని ముత్యాలమ్మ టెంపుల్ కి ఆత్మార్పణ కోసం వెళుతున్న అఘోరి మాతను పోలీసులు సిద్దిపేటలో ఆధీనంలోకి చేసుకొని పోలీస్ ఎస్కార్ట్ మధ్య నెన్నెల మండలం కుసనపల్లి లోని సొంత ఇంటికి తరలించిన విషయం తెలిసిందే. దీంతో ఒక్కసారిగా రాష్ట్రంలో అఘోరి మాత వ్యవహారం ఉత్కంఠ రేపింది. అఘోరీ మాతను కాపాడేందుకు పోలీసులు కంటికి రెప్పలా ఇంటి వద్ద కాపలా కాశారు. అఘోరి మాతను చూడడానికి ప్రజలకు, మీడియాకు పోలీసులు అనుమతి నిరాకరించారు. ఆమె ఇంటి వద్ద గత మూడు రోజులుగా గట్టి పోలీసు భద్రతను ఏర్పాటు చేశారు. దీంతో ఆమె ఇంటి వద్ద ఉత్కంఠ నెలకొంది. అఘోరి మాత ప్రకటించిన ఆత్మార్పణ నుంచి పోలీసులు ఆమెను కాపాడారు. ఇదే క్రమంలో అఘోరి మాత ఆదేశాల మేరకు ఆమె తల్లిదండ్రులు మీడియా నుంచి ముప్పును నివారించాలని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ను కలిసి వేడుకున్నారు. మీడియా ముందుకు రావడం అఘోరీ మాత విముఖత చూపింది. దీంతో గత మూడు రోజులుగా గృహనిర్బంధంలో ఉన్న అఘోరీ మాత ను వారి తల్లిదండ్రులు, అఘోరి మాత ఇష్టాను సారంతో ఆమెను లిఫ్ట్ చేశారు. భారీ పోలీస్ ఎస్కార్ట్ మధ్య మీడియా కంట కనబడకుండా మహారాష్ట్రకు తరలించారు. బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ పర్యవేక్షణలో నేన్నెల ఎస్సై ప్రసాద్ పోలీసు బలగాలతో అఘోరీ మాత వెంట వెళ్లి మహారాష్ట్రలో విడిచిపెట్టారు. రాష్ట్రంలో గత మూడు రోజులుగా నెలకొన్న టెన్షన్ కు తెరపడింది. అఘోరి మాత కథ సుఖాంతం కావడంతో ఒక్కసారిగా పోలీసు యంత్రాంగం, తల్లిదండ్రులు ప్రజలు రిలీఫ్ అయ్యారు.

# If the police come to arrest you, do this first, know your rights

Rights When You Arrested: If the police come to arrest you, then these rights will be useful for you. Know what these rights are and how these rights can be used.There is police to handle law and order in the country. All the states of India have their own police force. If someone breaks the law. Or commits a crime. Then the police arrests that person.But do you know that when the police comes to arrest you. Then you have some rights which you can use. What are these rights and how can they be used, let us tell you.When the police comes to arrest you, then your first right is to ask the police the reason for the arrest. The police has to tell you the reason for the arrest. You have been given this right by section 50 (1) of CrPC.Apart from this, when the police comes to arrest you. Then the police should be in uniform. And there should also be a name plate on



the uniform. If the police is not in uniform and does not have a name plate, then the police cannot arrest you.Under Section 41 (B) of CrPC, when the police comes to arrest you, then the police also has to prepare an arrest memo. Which includes the rank of the arresting officer, the time of arrest and the signature of the eye witness. Along with this, the signature of the person being arrested is also required in the arrest memo.It is necessary for the arrested person to undergo medical examination within 48 hours. Under Section 54 of CrPC, the person being arrested himself asks for a medical examination. The police cannot refuse this. It is necessary for the arrested person to undergo medical examination within 48 hours. Under Section 54 of CrPC, the person being arrested himself asks for a medical examination. The police cannot refuse this.Apart from this, the person being arrested also has the right to inform any of his relatives about his arrest. The police cannot stop him from doing this either. Under Section 41D of the CrPC, an arrested person can meet his lawyer at any time during the investigation.

# 'Could lead to bankruptcy,' Congress chief scolds Karnataka minister for reviewing key poll promise

The chief of India's main opposition Congress party publicly slammed the government of Karnataka, a state ruled by the grand old party, over poll promise made without considering fiscal prudence.Mallikarjun Kharge warned all Congress state units not to bite off more than 'you can chew.' His words of caution came a day after Karnataka Deputy Chief Minister DK Shivakumar suggested that one of key poll promises made by the party would be reviewed in view of financial constraints.Kharge's advice came ahead of elections in states like Jharkhand and Maharashtra, where Congress is banking on similar poll guarantees to outshine rival Bharatiya Janata Party (BJP)."You promised five guarantees in Karnataka. Inspired by you, we made a promise of five guarantees in Maharashtra. Today, you mentioned that you would cancel one of those guarantees. It seems like you don't all read the newspapers, but I do, so I'm telling you this," Kharge rebuked CM Siddaramaiah and the deputy CM at a press conference.

**The scheme in question**

Notably, Shivakumar on Wednesday (Oct 30) said that the Karnataka Congress government would review the 'Shakti' scheme, a poll promise that guaranteed free rides to women on non-luxury government buses.The minister blamed the decision on financial constraints.Kharge warned Congress state units against 'an unplanned approach' that could lead to bankruptcy and 'impact' on 'future generations'.'Congress involved in conspiracy to weaken the country': PM Modi after BJP wins third term in Haryana"I advised Maharashtra Congress leaders not to keep making promises of five, six, seven, or eight guarantees. Instead, make promises that align with your budget. Making promises without considering the budget could lead to bankruptcy; there wouldn't even be money to put sand on the roads. If this government fails, it will impact future generations. It could lead to disrepute, and the government might face restrictions for the next ten years," Kharge said.When CM Siddaramaiah argued that deputy CM Shivkumar had only talked about reviewing the scheme and not with-



drawing it, Kharge retorted, "Whatever (DCM) you have said has given them (BJP) a chance".Shivkumar's remarks were quickly criticised by BJP, which earlier alleged that Congress state governments were making promises that were not fiscally doable."The BJP would like to very respectfully convey to the voters of Maharashtra and Jharkhand that whenever Congress people go and make reckless announcements, ask them, "Your President is saying this. Aap kahaan se karoge (How will you do it)?" BJP's Ravi Shankar said.

# 'Balasaheb Thackeray would have smashed Arvind Sawant's mouth': Eknath Shinde on remarks on Shaina NC

Maharashtra chief minister Eknath Shinde on Saturday hit out at Arvind Sawant for his alleged derogatory remarks on Shiv Sena leader Shaina NC saying if Balasaheb Thackeray were alive, he would have broken the Shiv Sena (UBT) leader's mouth.Eknath Shinde termed Arvind Sawant's remarks about the 'imported maal's "unfortunate" and said no amount of criticism is enough for him."It's very unfortunate. Speaking ill of a woman is highly condemnable, and no amount of criticism is enough. Claiming to follow Balasaheb Thackeray's ideology, their actions reveal their true nature."If Balasaheb had been here and a Shiv Sainik had done this, he would have smashed his face. Their actions expose their character. MVA earlier defamed our women and sisters in Guwahati. In the upcoming elections, women will surely teach a lesson to those who disrespect them," news agency ANI quoted Eknath Shinde as saying.'Sisters of Maharas htra...': Eknath Shinde confident of win in assembly pollEarlier on Friday, Eknath Shinde had slammed Arvind Sawant and the "sisters of Maharashtra will show him his place and send him back home".Shinde said, "If we look at it honestly, it is unfortunate. Whoever has said this, all the sisters of Maharashtra will



show him his place and send him back home. I will just say that all these sisters will take revenge on those who insulted another sister of theirs and send them back home in the elections."

**Arvind Sawant's 'Maal remark'**

Ahead of the Maharashtra assembly election, Shiv Sena UBT leader sparked a massive row after he allegedly referred to Shaina NC as "imported maal"."Look at her condition. She was in the BJP all her life and now she went to another party. Imported 'maal' doesn't work here; only original 'maal' does," Arvind Sawant said while talking to reporters. Meanwhile, a case has been registered at Nagpada Police Station against Sawa nt on a complaint by Shaina NC.After filing a complaint, Shaina NC said the law would take its course."FIR has been registered - regarding outraging the modesty of woman and defamation as he has used derogatory remark. We are here to work actively. If he had to discuss, he should have discussed over work. The law will take its course, I have done what a self-respecting woman should do," .Shaina NC slammed the Maha Vikas Aghadi for not respecting women. She said the women of Maharashtra will give them a befitting reply."We all know that 'MahaVinashAghadi' don't respect women... Ma Mumba Devi's blessing is with me, I am a woman but not 'maal'. If you are to make derogatory remarks against any woman, then this is the FIR and the law will take its course," she added.

**Arvind Sawant's clarification**

After facing flak for his "imported maal" remark, Arvind Sawant on Friday claimed that he did not mention Shaina's name."I never mentioned her name. I only said that someone who is an outsider will not be able to work here. It's their habit to create uproar,".Sawant further said he has always respected women and accused his opponents of trying to tarnish his reputation.The Maharashtra Assembly election is set to take place on November 20, with vote counting for all 288 constituencies scheduled for November 23.

# Biggest Drug Bust: Indian Kingpin Arrested!



An Indian-origin man was arrested in Canada's largest drug lab bust, exposing a huge cross-border network in North America.Gaganpreet Singh Randhawa was seized at a lab in Vancouver with massive amounts of firearms, explosives, and drugs including 390 kg of meth, 35 kg of cocaine, and 15 kg of MDMA. According to the RCMP Assistant Commissioner, these drugs were enough to threaten Canada's entire population twice over.Authorities believe that the drug racket is far bigger than this, operating beyond borders. With their raids across multiple locations, RCMP estimated $485 million in profits for the crime network behind this operation.This takedown shows the level of criminal networks operating freely across borders, bringing illegal drugs and weapons into Canadian communities. It's a warning sign like India had suggested how organized crime here is getting more dangerous, and authorities are just barely keeping up.Randhawa now faces multiple charges, including drug trafficking and illegal firearm possession. However, he's just one part of this complex network, and more arrests are expected.

రాయల్ స్పోర్ట్స్

Dolby ATMOS


రాయల్ సినిమా

# ఆ ముగ్గురిలో ఎవరిని తీసుకుంటారు? పాంటింగ్ 'వ్యూహాత్మక' వ్యాఖ్యలు



ఐపీఎల్ రిటెన్షన్ ప్రక్రియ ముగిసిన తర్వాత అన్ని ఫ్రాంచైజీల కంటే పంజాబ్ కింగ్స్ వద్ద మెగా వేలానికి సొమ్ము (రూ.110 కోట్లు) మిగిలిఉంది.కేవలం ఇద్దరిని మాత్రమే రిటైన్ చేసుకోవడంతో జట్టులో పెను మార్పులకు సిద్ధమైనట్లు స్పష్టమైంది. అదీనూ కేవలం ఇద్దరే అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లు కావడం గమనార్హం. శశాంక్ సింగ్(రూ.5.5 కోట్లు), ప్రభ్ సిమ్రన్ సింగ్ (రూ.4 కోట్లు)ను అట్టిపెట్టుకుంది. ఇక మెగా వేలంలో కీలక ప్లేయర్లను తీసుకోవాలనే ఉద్దేశంతో ఉంది. అందులోనుంచి ఒకరికి కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించనుంది. ఐపీఎల్ ఆయా జట్లకు సారథులుగా వ్యవహరించిన రిషభ్ పంత్, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ వంటి భారత స్టార్లు ఈ రేసులో ఉన్నారు. వీరిలో ఒకరిని పంజాబ్ తీసుకుంటుందనే వార్తలు వినిపిస్తున్నాయి. వీటిపై ఇటీవల ప్రధాన కోచ్‌గా నియమితులైన రికీ పాంటింగ్ స్పందించాడు."కొత్త ఇన్నింగ్స్ ప్రారంభించడానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నా. రిటెన్షన్ లిస్ట్‌తో నా ప్రయాణం ప్రారంభమైంది. మా వ్యూహం స్పష్టంగా ఉంది. కేవలం ఇద్దరు అన్‌క్యాప్‌డ్ ప్లేయర్లను మాత్రమే అట్టిపెట్టుకొని వేలంలోకి వస్తున్నాం. కొత్త స్క్వాడ్‌ను తీసుకోవడానికి మా పర్సులో సొమ్ము కూడా బానే ఉంది. గత సీజన్లలో మెరుగైన ప్రదర్శన చేయలేదు. ఈసారి మాత్రం పంజాబ్‌ను ప్లేఆఫ్స్ రేసులో నిలిపేందుకు ప్రయత్నిస్తాం. అందులోభాగంగా కోచింగ్ సిబ్బందిని మార్చుకున్నాం.ఈసారి మెగా వేలంలో స్టార్ ప్లేయర్లు రాబోతున్నారు. రిటెన్షన్ వ్యవహారంపై కాస్త ఆశ్యర్యమేసింది. కొందరు విదేశీ క్రికెటర్లను అట్టిపెట్టుకొన్న ఫ్రాంచైజీలు.. భారత స్టార్లను మాత్రం పక్కనపెట్టడం షాక్‌కు గురిచేసింది. పంత్, శ్రేయస్, కేఎల్ రాహుల్ నాణ్యమైన ఆటగాళ్లు. ఐపీఎల్ రిటెన్షన్ జాబితాను చూశాక.. ప్రతి జట్టూ కొత్తగా ప్రయాణాన్ని మొదలుపెట్టేందుకు ఆసక్తి చూపిస్తున్నట్లు అనిపించింది. మేం కూడా జట్టు సమతూకంగా ఉండేలా చూస్తాం. మెగా వేలంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాల్సి ఉంది. కోచింగ్ బృందంగా మాపై చాలా బాధ్యతలనే మేనేజ్‌మెంట్ పెట్టింది" అని పాంటింగ్ తెలిపాడు.

# రోహిత్ తొలి డబుల్ సెంచరీ.. అరుదైన ఘనతకు అంకురార్పణ!




భారత్ కెప్టెన్ రోహిత్ శర్మ వన్డే చరిత్రలో మూడు సెంచరీలు బాదిన ఏకైక క్రికెటర్‌గా కొనసాగుతున్నాడు. అయితే, ఇలాంటి ఘనతకు అంకురార్పణ 2013లో సరిగ్గా ఇదే రోజున (నవంబర్ 2న) జరగడం గమనార్హం.11 ఏళ్ల కిందట హిట్‌మ్యాన్ తన వన్డే కెరీర్‌లో తొలి డబుల్ సెంచరీ సాధించాడు. భారత్ తరఫున అప్పటికే సచిన్, సెహ్వాగ్‌లు ద్విశతకాలు సాధించిన బ్యాటర్లు. అప్పుడు వారి సరసన చేరిన రోహిత్.. ఇప్పుడు ప్రపంచ వన్డే క్రికెట్‌లోనే అత్యధిక డబుల్ సెంచరీలు చేసిన బ్యాటర్‌గా రికార్డును తన ఖాతాలో వేసుకోవడం గమనార్హం. అద్భుతమైన బౌలింగ్ కలిగిన ఆస్ట్రేలియాపై ద్విశతకం (209: 158 బంతుల్లో 12 ఫోర్లు, 16 సిక్స్‌లు) చేయడం క్రికెట్ అభిమానులు ఎప్పటికీ మరిచిపోలేరు.భారత్ పర్యటనకు ఆస్ట్రేలియా 2013లో వచ్చింది. ఏడు వన్డేలు, ఒక టీ20 మ్యాచ్‌లో ఇరుజట్లూ తలపడ్డాయి. ఏకైక టీ20తోపాటు వన్డే సిరీస్‌ను టీమ్‌ఇండియా కైవసం చేసుకుంది. తొలి, మూడో వన్డేలను ఆసీస్ గెలుచుకోగా.. రెండో, ఆరో వన్డే మ్యాచ్‌ల్లో భారత్ విజయం సాధించింది. ఓ రెండు మ్యాచ్‌లు వర్షం కారణంగా ఫలితం తేలకుండానే రద్దయ్యాయి. దీంతో చివరి (ఏడో వన్డే) మ్యాచ్ ఫలితం కీలకంగా మారింది. తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా ఆరు వికెట్ల నష్టానికి 383 పరుగులు చేసింది. అనంతరం ఆసీస్ 326 పరుగులకే ఆలౌటై ఓటమి పాలైంది.భారత బ్యాటర్ రోహిత్ శర్మ (209) ఓపెనర్‌గా వచ్చాడు. మరో ఆటగాడు శిఖర్ ధావన్ (60)తో కలిసి తొలి వికెట్‌కు సెంచరీ భాగస్వామ్యం సాధించాడు. స్వల్ప వ్యవధిలో ధావన్‌తోపాటు విరాట్ కోహ్లీ (0) పెవిలియన్‌కు చేరాడు. అనంతరం సురేశ్‌రైనా (28), యువరాజ్ (12)తో కలిసి రోహిత్ స్వల్ప భాగస్వామ్యాలు నిర్మించాడు. 207 పరుగులకే నాలుగు వికెట్లు కోల్పోయిన భారత ఇన్నింగ్స్‌ను ఎంఎస్ ధోనీ (62)తో కలిసి రోహిత్ ముందుకుతీసుకెళ్లాడు. వీరిద్దరూ ఐదో వికెట్‌కు 167 పరుగులు జోడించారు. ఈక్రమంలో రోహిత్ డబుల్ సెంచరీ పూర్తి చేసుకున్నాడు. 114 బంతుల్లో తొలి సెంచరీ చేసిన అతడు.. రెండో సెంచరీని మాత్రం కేవలం 44 బంతుల్లో రాబట్టడం గమనార్హం. ఇన్నింగ్స్ చివరి ఓవర్‌లో ధోనీ, రోహిత్ ఔటయ్యారు. అనంతరం భారీ లక్ష్య ఛేదనకు దిగిన ఆసీస్‌ను భారత బౌలర్లు సమర్థంగా అడ్డుకొన్నారు. టాప్ ఆర్డర్ విఫలం కాగా.. మిడిలార్డర్‌లో గ్లెన్ మాక్స్‌వెల్ (60), షేన్ వాట్సన్ (49)తో కలిసి జేమ్స్ ఫాల్కనెర్ (116) తన జట్టును గెలిపించేందుకు ప్రయత్నించాడు. షమీ (3), జడేజా (3), అశ్విన్ (2), వినయ్‌కుమార్ ఓ వికెట్ తీశారు. ఈ మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక కావడం విశేషం.

**మూడు ద్విశతకాలు ఎప్పుడెప్పుడంటే?**

వన్డేల్లో మూడు ద్విశతకాలు చేసిన బ్యాటర్‌గా నిలిచిన రోహిత్.. టాప్ స్కోరర్ కూడా అతడే. శ్రీలంకపై 2014లో నవంబర్ 13న 264 పరుగులు సాధించాడు. ఇప్పటికీ ఇదే అత్యధిక వ్యక్తిగత స్కోరు. రోహిత్ శర్మ తర్వాత మార్టిన్ గప్తిల్ (237) ఈ జాబితాలో రెండో స్థానంలో ఉన్నాడు. 2013లో ఆసీస్‌పై 209 పరుగులు చేసిన రోహిత్.. మళ్లీ శ్రీలంకపైనే 2017లో 208 పరుగులతో అజేయంగా నిలిచాడు.

# బోయ్ ఫ్రెండ్ ఉంటే ప్రతిరోజూ దీపావళే.. జాన్వీని చూసారా?




అతిలోక సుందరి శ్రీదేవి నటవారసురాలు జాన్వీ కపూర్ తన ప్రియుడు శిఖర్ పహారియా గురువారం ముంబైలోని వెర్సోవాలోని బోనీ కపూర్ కార్యాలయంలో దీపావళి పూజకు హాజరయ్యారు. ఒకే కారులో కలిసి రావడం, వేదిక వద్ద సందడి చేయడం, ఓచోట ఒంటరి ప్రదేశంలో ఈ జంట హాయిగా సేదదీరడం, పెట్స్ తో ఆడుకోవడం వగైరా దృశ్యాలు ఇప్పుడు అంతర్జాలంలో వైరల్‌గా మారుతున్నాయి. అయితే సోషల్ మీడియాల్లో వైరల్ అవుతున్న ఫోటోగ్రాఫ్స్ లో జాన్వీ భిన్నమైన అవతార్ లలో కనిపించింది.ప్రతిచోటా ఈ యువజంట హైలైట్ గా కనిపిస్తున్నారు. ఆ ఇద్దరూ కలిసి కెమెరాలకు ఫోజులిచ్చేందుకు తమ ప్రేమను బహిరంగపరిచేందుకు ఎప్పుడూ వెనకాడడం లేదు. చాలా ఫోటోలలో జాన్వీతో పాటు శిఖర్ కనిపిస్తున్నాడు. ఈవెంట్లో జాన్వీ పాస్టెల్ చీరలో దర్శనమిచ్చారు. ఇందులో మింట్ గ్రీన్ .. బ్లష్ పింక్ షేడ్స్ తో ఫ్లోరల్ ఎంబ్రాయిడరీ డిజైన్ తో ఈ కొత్త లుక్ పండగ వాతావరణం తెచ్చింది. ఎంపిక చేసుకున్న డిజైనర్ శారీకి తగ్గట్టుగానే అందమైన ఆభరణాలను జాన్వీ ధరించింది. ఇక శిఖర్ చాలా ఫోటోగ్రాఫ్స్ లో జాన్వీ వెంటే కనిపించాడు. అతడు సాంప్రదాయానికి తగ్గ దుస్తులలో స్మార్ట్‌గా కనిపించాడు. ఖుషీ కపూర్ తన తండ్రి బోనీ కపూర్‌తో కలిసి వెన్యూ వద్దకు వచ్చారు. పండగ థీమ్ కి తగ్గట్టే బోనీ, ఖుషీ గెటప్ లు ఆకట్టుకున్నాయి.జాన్వీ – ఖుషీ ఇటీవల మాల్దీవుల వెకేషన్ నుండి తిరిగి వచ్చారు. వెకేషన్ లో శిఖర్, ఖుషీ బోయ్ ఫ్రెండ్ వేదాంగ్ రైనా కూడా కనిపించారు. ఈ యాత్ర నుంచి జంటల ఫోటోలు అంతర్జాలంలో వైరల్ అయ్యాయి. ముఖ్యంగా ఖుషీ వెకేషన్స్ నుంచి అద్భుతమైన బికినీ ఫోటోలను షేర్ చేయగా వెబ్ ని షేక్ చేసాయి.దీపావళి వేళ జంటలను చూశాక.. అందరిలో కొన్ని సందేహాలు. జాన్వీ– శిఖర్ మధ్య ప్రేమాయణం గురించి ప్రతిదీ బహిరంగమే. కానీ ఖుషీ – వేదాంగ్‌ల డేటింగ్ వ్యవహారంపై పూర్తి స్పష్టత రావాల్సి ఉంది. ఈ అందమైన జంట గురించి బోనీ ఇంకా ఏదీ ప్రకటించలేదు. కానీ జాన్వీ స్నేహితుడు శిఖర్ ఎప్పుడూ తమ చుట్టూ ఉంటే అది తమ కుటుంబానికి ఆనందాన్నిస్తుందని బోనీ ఇంతకుముందు అన్నాడు. దీంతో జాన్వీ– శిఖర్ జంట ప్రేమాయణానికి ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని అంతా భావించారు.

# ఆ కథపై రెండేళ్లు వర్క్ చేసి, నేనే డైరెక్ట్ చేయాలి అనుకున్నా : ప్రశాంత్ వర్మ




టాలీవుడ్‌లో ఈ మధ్య ఎక్కువగా వినిపిస్తున్న దర్శకుల పేర్ల జాబితాలో ప్రశాంత్ వర్మ పేరు ముందు వరుసలో ఉంటుంది అనడంలో సందేహం లేదు. ఈ ఏడాది ఆరంభంలో 'హనుమాన్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చి పాన్ ఇండియా స్టార్ డైరెక్టర్‌గా మారిన ప్రశాంత్ వర్మకు వెంటనే బాలీవుడ్ నుంచి ఆఫర్లు వచ్చాయి. కాని కొన్ని కారణాల వల్ల బాలీవుడ్ సినిమాను క్యాన్సల్ చేసుకుని వరుసగా టాలీవుడ్ సినిమాలను చేసే పనిలో బిజీగా ఉన్నాడు. ఇప్పటికే జై హనుమాన్ సినిమా కోసం ప్రీ ప్రొడక్షన్ వర్క్ చేస్తున్నాడు. మరో వైపు నందమూరి బాలకృష్ణ తనయుడు మోక్షజ్ఞ మొదటి సినిమాకు సంబంధించిన పనులు సైతం మొదలు పెట్టిన విషయం తెల్సిందే.ఒక వైపు దర్శకుడిగా రెండు మూడు సినిమాలను ఒకేసారి చేస్తున్న దర్శకుడు ప్రశాంత్ వర్మ మరో వైపు తన సమర్పణలో సినిమాలను తీసుకు వస్తున్నాడు. కథలు అందించడంతో పాటు, సినిమాల స్క్రీన్ ప్లే లు అందిస్తూ ఇతర దర్శకుల దర్శకత్వంలో తన బ్యానర్‌లో సినిమాలను నిర్మిస్తూ ప్రశాంత్ వర్మ ప్రేక్షకుల ముందుకు తీసుకు వస్తున్నారు. అలాంటిదే మరో సినిమా 'దేవకీ నందన వాసుదేవ'. ఈ సినిమాలో మహేష్ బాబు మేనల్లుడు అశోక్ గల్లా హీరోగా నటించగా, మానస వారణాసి హీరోయిన్‌గా నటించింది. ఈ సినిమాను నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్న నేపథ్యంలో ప్రచారం జోరుగా చేస్తున్నారు.దేవకీ నందన వాసుదేవ సినిమాకు కథ, స్క్రీన్‌ప్లే అందించిన ప్రశాంత్ వర్మ ప్రమోషనల్‌లో భాగంగా ఒక చిట్‌చాట్‌లో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పలు ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ సినిమా కథ నాకు చాలా బాగా నచ్చింది. దాదాపు రెండు సంవత్సరాల పాటు ఈ కథ పై నేను వర్క్ చేశాను. తప్పకుండా మంచి సినిమా అవుతుంది అనే ఉద్దేశ్యంతో నేనే ఈ సినిమాకు దర్శకత్వం వహించాలని భావించాను. కానీ కొన్ని కారణాల వల్ల ఈ సినిమాకి దర్శకత్వం చేయలేక పోయాను. ఈ సినిమాలో అశోక్ ని అనుకున్నప్పుడు మరీ సాఫ్ట్‌గా ఉన్నాడు.. పనికి వస్తాడా అనుకున్నాం. కానీ లుక్ టెస్ట్ అయిన తర్వాత నమ్మకం కుదిరింది. ఒక షెడ్యూల్ పూర్తి అయ్యి, రష్ చూసిన తర్వాత కచ్చితంగా ఈ పాత్రకు అశోక్ మాత్రమే సెట్ అనిపించింది.ప్రశాంత్ వర్మ వ్యాఖ్యలతో దేవకీ నందన వాసుదేవ సినిమాపై అంచనాలు మరింతగా పెరిగాయి. అశోక్ గల్లా గతంలోనే హీరోగా ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు. కానీ ఆశించిన స్థాయిలో సక్సెస్‌ను దక్కించుకోలేదు. కానీ ప్రశాంత్ వర్మ కథ కావడంతో పాటు, ఆయన ఈ సినిమా మేకింగ్‌లోనూ సలహాలు, సూచనలు చేయడంతో కచ్చితంగా మంచి విజయాన్ని సొంతం చేసుకుంటుంది అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. సోషల్ మీడియాలో ప్రస్తుతం ఈ సినిమా గురించిన ప్రచారం బాగానే ఉంది. మహేష్ బాబు లేదా మరెవ్వరైనా స్టార్ ఈ సినిమా ప్రమోషన్ కోసం వస్తే మరింత అంచనాలు, ఆసక్తి పెరగడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. అశోక్ కి ఈ సినిమాతోనైనా సక్సెస్ దక్కేనా అంటూ ఫ్యామిలీ మెంబర్స్ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు.

# పుష్ప 3 కోసం 'బాహుబలి' కట్టప్ప...!



బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు అనే ప్రశ్న 'బాహుబలి 2' ని ఇండియాస్ బిగ్గెస్ట్ మూవీగా మార్చింది అనడంలో సందేహం లేదు. ఆ ప్రశ్న సమాధానం కోసం ఎంతో మంది సినిమా చూశారు, సోషల్ మీడియా అప్పట్లో ఇంత లేకున్నా ఆ ప్రశ్న ఏ స్థాయిలో జనాల్లోకి వెళ్లిందో తెల్సిందే. ఏకంగా దేశ ప్రధాని సైతం కట్టప్ప గురించి మాట్లాడిన సందర్భాలు ఉన్నాయి. అలాంటి ఒక సస్పెన్స్‌ను పుష్ప 2 లో పుష్ప 3 కోసం ప్లాన్ చేస్తున్నట్లుగా సమాచారం అందుతోంది. దర్శకుడు సుకుమార్ పుష్ప 2 క్లైమాక్స్ లో ఇచ్చే ట్విస్ట్, సస్పెన్స్ కి పుష్ప 3 వెంటనే చూడాలి అనేంతగా ఆసక్తి పెరుగుతుందట. దాంతో పాటు పుష్ప 2 కి అది బాగా హెల్ప్ అవుతుందని భావిస్తున్నారు.అల్లు అర్జున్, సుకుమార్ కాంబోలో వచ్చిన పుష్ప సినిమా భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. మొదటి పార్ట్‌లో రెండో పార్ట్‌పై అంచనాలు పెంచుతూ పెద్ద సస్పెన్స్‌ను, ట్విస్ట్‌ను ఏమీ ప్లాన్ చేయలేదు. అయినా పుష్ప 2 పై అంచనాలు భారీగా ఉన్నాయి. పార్ట్ 2 కథ ఎలా ఉంటుంది అనే ఆసక్తి మాత్రం అందరిలోనూ ఉంది. కానీ పుష్ప 3 కోసం ప్రతి ఒక్కరు అంతకు మించి అన్నట్లుగా ఎదురు చూసే విధంగా పార్ట్ 2లో బిగ్ సస్పెన్స్‌ను ప్లాన్ చేస్తున్నారని తెలుస్తోంది. దేవర పార్ట్ 1 లోనూ పార్ట్ 2 కోసం సస్పెన్స్‌ను ప్లాన్ చేశారు. కానీ అది అంతగా వర్కౌట్ అవ్వలేదు. కానీ పుష్ప 3 సస్పెన్స్ కచ్చితంగా వర్కౌట్ అయ్యే అవకాశాలు ఉన్నాయని సుకుమార్ ఫ్యాన్స్ నమ్ముతున్నారు.పుష్ప 3 ని ఇటీవలే అనుకున్నారు. దర్శకుడు సుకుమార్ కి వచ్చిన కొత్త ఐడియాతో పార్ట్ 3 కి సైతం పుష్ప ను తీసుకు వెళ్లాలని నిర్ణయించుకున్నామని నిర్మాతల్లో ఒకరు ఇటీవల చెప్పుకొచ్చారు. పుష్ప 2 సినిమాను డిసెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు తీసుకు రాబోతున్నారు. మరో నెల రోజుల్లో విడుదల కాబోతున్న పుష్ప 2 కి సంబంధించిన షూటింగ్ ఈ వారంలో పూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. సినిమా షూటింగ్ పూర్తి అవ్వడమే ఆలస్యం వెంటనే ప్రమోషన్ మొదలు పెట్టే అవకాశాలు ఉన్నాయి. పాన్ ఇండియా రేంజ్‌లో ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా థియేట్రికల్ బిజినెస్ చేసిన నేపథ్యంలో ప్రమోషన్ సైతం అదే స్థాయిలో చేయాలని మేకర్స్ భావిస్తున్నారు.క్రియేటివ్ జీనియస్‌గా పేరు దక్కించుకున్న సుకుమార్ ప్రస్తుతం షూటింగ్‌ను ముగించే పనిలో ఉన్నారు. ఇదే సమయంలో ప్రమోషన్ ను సైతం ఆయన ప్లాన్ చేస్తున్నారు. దేశం మొత్తం పుష్ప 2 ను భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. కనుక అందరికీ రీచ్ అయ్యే విధంగా ట్రైలర్ ఉండటంతో పాటు, ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు తీసుకుంటూ సినిమాను రూపొందించబోతున్నారు. కచ్చితంగా పుష్ప 2 సినిమా బాక్సాఫీస్ వద్ద రూ.1500 కోట్ల వసూళ్లు నమోదు చేస్తుందనే నమ్మకంను అంతా వ్యక్తం చేస్తున్నారు. పలు ఏరియాల్లో బాహుబలి 2 ని మించిన ప్రీ రిలీజ్ బిజినెస్ జరిగింది. కనుక అక్కడ బాహుబలి 2 ని మించి వసూళ్లు చేయాల్సి ఉంది.పుష్ప 3 కి అల్లు అర్జున్ సమయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. పుష్ప 2 తర్వాత త్రివిక్రమ్ దర్శకత్వంలో అల్లు అర్జున్ హీరోగా సినిమా రూపొందే అవకాశాలు ఉన్నాయి. అన్ని అనుకున్నట్లుగా జరిగితే పుష్ప 3 ని 2026 చివరి వరకు పట్టాలెక్కించే అవకాశాలు ఉన్నాయి. పుష్ప 2 లో ఉండే సస్పెన్స్, దానికి వచ్చిన స్పందన, ప్రేక్షకులు పుష్ప 3 ని కోరుకునే దాన్ని బట్టి ఆ సినిమా ఉండే అవకాశాలు ఉన్నాయి. పుష్ప ఫ్రాంచైజీలో ఎన్ని సినిమాలు వచ్చినా హిట్ గ్యారెంటీ అంటూ అల్లు అర్జున్ ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

# లక్కీ భాస్కర్ హిట్‌తో హుషారుగా ఉంది



ఇచ్చట వాహనములు నిలుపరాదు సినిమాతో తెలుగు ప్రేక్షకులకు హీరోయిన్‌గా పరిచయం అయిన ముద్దుగుమ్మ మీనాక్షి చౌదరి. తక్కువ సమయంలోనే టాలీవుడ్‌లో మంచి గుర్తింపు దక్కించుకుంది. కానీ కాలం ఇన్నాళ్లు కలిసి రాకపోవడంతో ఆశించిన స్థాయిలో కమర్షియల్ సక్సెస్ లు దక్కలేదు. ఈ ఏడాది ఆరంభంలో ఈమె సెకండ్ హీరోయిన్‌గా నటించిన మహేష్ బాబు గుంటూరు కారం సినిమా సైతం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఆ సినిమా నిరాశ పరిచింది. కానీ ఇదే ఏడాదిలో విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదల అయ్యి భారీ విజయాన్ని సొంతం చేసుకుంది. తాజాగా దుల్కర్ సల్మాన్‌తో కలిసి నటించిన లక్కీ భాస్కర్ సైతం ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని సొంతం చేసుకుంది.లక్కీ భాస్కర్ సినిమాలో మీనాక్షి చౌదరికి మంచి పాత్ర దక్కింది. అందంగా కనిపించడంతో పాటు నటన ప్రతిభ చూపించే అవకాశం దక్కింది. సోషల్ మీడియాలో లక్కీ భాస్కర్ సినిమాతో మీనాక్షికి లక్ కలిసి వస్తుందా అంటూ విడుదలకు ముందు వరకు అంతా అనుకున్నారు. లక్కీ భాస్కర్ సినిమా మీనాక్షికి లక్‌ను తెచ్చి పెట్టడం మాత్రమే కాకుండా ఏకంగా స్టార్ హీరోయిన్ ఇమేజ్‌ను తెచ్చి పెట్టే స్థాయిలో ఆ సినిమా హిట్ అయింది. తాజాగా సినిమా సక్సెస్ మీట్ జరిగింది. యూనిట్ సభ్యులు సినిమా సక్సెస్ నేపథ్యంలో ఆనందం వ్యక్తం చేశారు. తాజాగా మీనాక్షి తన తదుపరి సినిమా 'మట్కా' ట్రైలర్ లాంచ్ ఈవెంట్ లో ఎల్లో చీర కట్టులో కనిపించి కన్నుల విందు చేసింది.మట్కా ట్రైలర్ లాంచ్‌లో ఫోటోలకు ఫోజ్ ఇస్తున్న సమయంలో మీనాక్షి చౌదరి చాలా హుషారుగా కనిపించింది. లక్కీ భాస్కర్ సినిమా హిట్‌తో వచ్చిన హుషారు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. మొత్తానికి కెరీర్ లో ఓ డీసెంట్ హిట్ ను సొంతం చేసుకున్న మీనాక్షి చౌదరి ముందు ముందు మరిన్ని సూపర్ హిట్‌లను సొంతం చేసుకోవడం ఖాయం అని, ఆ సమయంలో మరింత హుషారుగా మీనాక్షి చౌదరి కనిపించడం ఖాయం అంటూ కొందరు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మీనాక్షి చౌదరికి లక్కీ భాస్కర్ తో తెలుగులోనే కాకుండా ఇతర భాషల్లోనూ మంచి విజయం దక్కింది. ముందు ముందు ఆమె నుంచి మరిన్ని సినిమాలు వస్తాయని అంతా ఆశిస్తున్నారు.లక్కీ భాస్కర్ తో పాటు అదే స్థాయి అంచనాలున్న విశ్వక్ సేన్ నటించిన మట్కా, మెకానిక్ రాకీ సినిమాలు విడుదలకు సిద్ధంగా ఉన్నాయి. అతి త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రాబోతున్న ఆ సినిమాలతో విజయాలను మీనాక్షి చౌదరి తన ఖాతాలో వేసుకోవడం ఖాయం అనే నమ్మకం వ్యక్తం అవుతోంది. ఈ రెండు సినిమాలు కాకుండా వచ్చే ఏడాది మరో రెండు మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతోంది. మొన్నటి వరకు చిరంజీవి విశ్వంభర సినిమాలో మీనాక్షి చౌదరి నటిస్తుందనే వార్తలు వచ్చాయి. ఇటీవల ఆమె లక్కీ భాస్కర్ సినిమా ప్రమోషన్‌లో మాట్లాడుతూ తాను ఆ సినిమాలో భాగం కావడం లేదని, ఆ సినిమా కోసం తనను ఎవరూ సంప్రదించలేదని క్లారిటీ ఇచ్చింది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com